జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 205 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 26-10-2026 పేజీలు 15 వెల 5/-


## సైబర్ దాడులతోనూ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయొచ్చు

### ప్రధాని హెచ్చరిక



**భువనేశ్వర్, అక్టోబర్ 25:** భువనేశ్వర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణా సంస్థను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం యుద్ధాలు కేవలం ఆయుధాలతోనే జరగడం లేదని, ఒక దేశ ఆర్థిక వ్యవస్థపై దాడి చేయడం ద్వారా కూడా దాన్ని బలహీనపరచవచ్చని మోదీ పేర్కొన్నారు. భారతదేశం ఆర్థికంగా ఎదుగుతున్న కొద్దీ, మన డిజిటల్ మౌలిక వసతులను, బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ నేరగాళ్లు, సైబర్ ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని ప్రధాని చెప్పారు. పాతకాలపు పద్ధతులు, పాత శిక్షణా పరికరాలతో ఆధునిక సైబర్ ముప్పులను ఎదుర్కోలేమని, ఇందుకోసం సమర్థవంతమైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవవనరులు అవసరమని స్పష్టం చేశారు. గత దశాబ్దం బ్యాంకింగ్ సేవలు లేని పేద ప్రజలకు ఖాతాలు అందించడంపై దృష్టి పెడితే, రాబోయే దశాబ్దం బ్యాంకింగ్ వ్యవస్థను మరింత నమ్మకమైనదిగా, సమర్థవంతమైనదిగా మార్చడంపై దృష్టి పెడుతుందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విధానపరమైన లోపాల వల్ల భారతదేశ బ్యాంకింగ్ రంగం నిరర్థక ఆస్తుల సంక్షోభంలో కూరుకుపోయి, కుప్పకూలే స్థితికి చేరిందని ఆరోపించారు. 2014 కంటే ముందు ఢిల్లీలోని కాంగ్రెస్ నాయకుల ప్రతినిధులు ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు బడా బాబులకు వేల కోట్ల రుణాలు ఇచ్చేవారని ఎద్దేవా చేశారు. సామాన్యుడికి బ్యాంకు ఖాతా తెరవడానికే పూచీకత్తు కావలసి వచ్చేదని చెప్పుకొచ్చారు. 1960, 70లలో పేదల పేరిట ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణ చేసినప్పటికీ, 2014 వరకు దేశంలో సగానికి పైగా జనాభాకు బ్యాంకింగ్ సేవలు అందలేదని ప్రధాని వ్యాఖ్యానించారు. 1985లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఒడిశాలోనే మాట్లాడుతూ 'ఢిల్లీ నుంచి రూపాయి పంపితే ప్రజలకు 15 పైసలే చేరుతోంది' అన్నారని, కానీ నేటి ప్రభుత్వంలో 59-60 కోట్లకు పైగా 'జన్ ధన్' ఖాతాల ద్వారా ఢిల్లీ నుంచి పంపిన ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుడి ఖాతాకే పూర్తి స్థాయిలో చేరుతోందని మోదీ వివరించారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు

## తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం: కేటీఆర్



**హైదరాబాద్,అక్టోబర్ 25:** 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, తెలంగాణను తిరిగి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ రాహుల్ గాంధీకి ఏటీఎంగా మారిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ సీనియర్ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని కేటీఆర్ అన్నారు. దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణ గుర్తుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిరుద్యోగ యువతను కలిసి ఉద్యోగాలపై హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని ఎంతవరకు నెరవేర్చిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. మైనారిటీల సంక్షేమానికి రూ.4,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆసరా పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తే సమాధానం చెప్పాల్సింది పోయి తిట్లు, అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వరుస వివాదాలు, అవినీతి ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ పెద్దల కుటుంబ సభ్యులకు సంబంధించిన భూముల వ్యవహారాలు, వ్యాపార ఒప్పందాలపై అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. సుమారు రూ.200 కోట్ల విలువైనదిగా చెబుతున్న ఐదు ఎకరాల భూమిని రూ.7 కోట్లకే తన తమ్ముడికి బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. అమెరికాలో నివసిస్తున్న మరో తమ్ముడికి సంబంధించినదిగా పేర్కొంటున్న రూ.1,000 కోట్ల డీల్‌పై సమగ్ర వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులతో భయపెట్టడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల హక్కు కూడా అని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీకి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. దేశంలో మతతత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ఒక్కటే సరిపోదని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఎదుర్కొనే రాజకీయ సత్తా కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటాం

ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్



12 లో..

## వసుధైక కుటుంబం మాటల్లో కాదు..

చేతల్లో చూపిస్తున్నాం: జైశంకర్

12



## ఎల్‌నినో ప్రభావంతో ఎండలు

# 50 డిగ్రీలకు చేరే అవకాశం

### మంత్రి తుమ్మల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు 25 :** తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆదివారం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని వెల్లడించారు.

**గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున నీరు నిలిచేలా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ చేసేలా పనులు సాగుతున్నాయని అన్నారు. ఎగువ నుంచి వరద ఉధృతి ఉన్నా ఇసుక బస్తాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వ కోసం



చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపామని అన్నారు. తక్షణమే ఆయా పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

**ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి..**

ఎల్‌నినో ప్రభావంతో 0.5 డిగ్రీలు పెరిగితేనే ఎండలు భగ్గుమంటున్నాయని మంత్రి తుమ్మల చెప్పారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రత 3 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేసిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు చేరే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

## ఇరాన్ నేతలను చంపడం ఆపాలి

### చర్చలు ఎవరితో జరపాలో తెలియాలి: డొనాల్డ్ ట్రంప్



**అమెరికా.అక్టోబరు 25 :** ఇరాన్‌లో కీలక నాయకులు లేకుండా పోయారని, ఎవరితో చర్చలు జరపాలో కూడా అర్థం కావడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ నాయకులను చంపడం ఆపాల్సి వస్తోందని, చర్చలు ఎవరితో జరపాలో తెలుసుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో శనివారం జరిగిన ప్రచార సభలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్ వద్ద విమానాలు, నౌకలు, నాయకులు మిగల్లేదు. ఆ దేశంలో ఉన్నత స్థాయి నాయకుడు, ఆ తర్వాతి స్థాయి నాయకుడు కూడా మరణించారు. వారిని చంపడం ఆపాలి. ఎందుకంటే మనం ఎవరితో చర్చలు జరపాలో తెలుసుకోవాలి' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. యుద్ధం మొదలైన తొలి రోజుల్లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నాయకులు మరణించారు. మరణించిన వారిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కూడా ఉన్నారు. ఆయన తర్వాత సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ కూడా తీవ్రంగా గాయపడినట్లు వార్తలు వచ్చాయి. అమెరికా, ఇరాన్ మధ్య గత తొమ్మిది నెలలుగా వివిధ దశల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దాడులు తాత్కాలికంగా నిలిచినప్పటికీ, అమెరికా ప్రభుత్వం మరోసారి సైనిక చర్యలకు దిగవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే ట్రంప్ తాజా వ్యాఖ్యలు మాత్రం ఇరాన్‌పై దాడులు ఆగొచ్చనే సంకేతాలు ఇస్తున్నాయి. మరోవైపు, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి కూడా అమెరికా హెచ్చరికలపై స్పందించారు. యుద్ధం మళ్లీ ప్రారంభమైనా, తమ దేశ విధానాల్లో మార్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం..

**అమరావతి, అక్టోబర్ 25:** ఆగ్నేయ, తూర్పు, మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు 5 కి.మీ వేగంతో కదులుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎమ్‌ఏ) తెలిపింది. ప్రస్తుతానికి ఇది విశాఖకు 870 కి.మీ., కాకినాడకు 960 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైందని వివరించింది. ఇవాళ తీవ్ర వాయుగుండంగా, రేపు తుఫానుగా బలపడే అవకాశముందని హెచ్చరించింది. ఈ వాయుగుండం ఈ నెల 27న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా బలపడుతుందని, 28న అతి తీవ్ర తుఫానుగా మారుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. ఈనెల 28.. మధ్యాహ్నం నాటికి ఈ వాయుగుండం బాపట్ల- విశాఖ మధ్య తీరం దాటే అవకాశముందని ఏపీఎస్‌డీఎమ్‌ఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని కోరారు.



## ముంబైలో తీవ్ర వాయు కాలుష్యం

12 లో..

## గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నా..

### మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ అక్టోబరు 25**

డిండి ప్రాజెక్టుపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పదేపదే మాట్లాడి పాలమూరు ప్రజలను రెచ్చగొడుతున్నారని... ఇది సరికాదని, డిండి నుంచి 0.6 టీఎంసీ నీరు తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రెండు జిల్లాల ప్రజలను కొట్టుకునే పరిస్థితి తేవద్దని



మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని ఆమె నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు రద్దు చేయాలని పాలమూరు ప్రజలు, రైతాంగం డిమాండ్ చేస్తున్నారన్నారు. నల్గొండ ప్రయోజనాల కోసం గుత్తా మాట్లాడుతుంటే పాలమూరు ప్రాంతానికి చెందిన రేంవంత్‌రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడానికి కేంద్రం సానుకూలంగా స్పందించినా రాష్ట్ర మంత్రులు పట్టించుకోవడం లేదన్నారు. ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా ముఖంగా చెప్పిన మాటలు ఏమయ్యాయన్నారు. మూడేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారని, అవి ఏమయ్యాయన్నారు. జూరాల ప్రాజెక్టు మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం ని?ధులు కూడా విడుదల చేయడం లేదన్నారు. ప్రాజెక్టులపై మీకు చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందన్నారు. కాంట్రాక్టర్లు, కమీషన్లు తప్ప వేరే ద్యాస మీకు లేదన్నారు. ఏ జిల్లా నీరు ఆ జిల్లా తీసుకోవాలని తను ఎప్పుడూ చెప్పలేదన్నారు. నల్గొండ నాయకులు ఫ్లోరైడ్ సమస్య పేరుతో రాజకీయాలు చేయవద్దన్నారు. పాలమూరుకు కేసీఆర్, రేవంత్‌రెడ్డిలు చేసింది ఏమిలేదన్నారు. మూడేళ్ల పాలనలో పాలమూరుకు ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే పాలమూరులోని పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ అందిరితో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు, పాలమూరు పెండింగ్ ప్రాజెక్టు పోరాట కమిటీ అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, అయ్యాగారి ప్రభాకర్‌రెడ్డి, ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, కార్పొరేటర్స్ మర్రిజ్యోతి, పాండురంగారెడ్డి, నాయకులు నందిపేట రాజు, శివనాయక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# సున్నం చెరువు చెంత..అక్రమ బోర్లపై హైడ్రా కొరడా

## గతంలోనే చెరువులో బోర్లను తొలగించిన హైడ్రా -నేడు పరిసర ప్రాంతాల్లో నీటి దందాకు హైడ్రా చెక్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 25:** హైడ్రా శనివారం భారీ ఆపరేషన్‌ను నిర్వహించింది. సున్నం చెరువు చెంత అక్రమ బోర్లపై హైడ్రా స్టింగ్ ఆపరేషన్ చేసి అక్రమ నీటి వ్యాపారం సాగుతున్న తీరును బయట పెట్టింది. ఇళ్లలో, బెడ్ రూంలలో, వంట గదుల్లో భారీ స్థాయిలో బోర్లు వేసి.. హైపవర్ మోటార్ల ద్వారా తోడిన నీటిని భూగర్భంలో వందలమీటర్ల పైపులు అమర్చి.. తరలించే వైనాన్నిబట్టబయలు చేసింది. ఎక్కడో బోరుంటుంది.. మరెక్కడో ట్యాంక్ ఉంటుంది. అలా తోడిని నీటిని భారీ వాటర్ ట్యాంకర్ల ద్వారా తీసుకువచ్చి చిన్న ట్యాంకర్లను నింపి.. అమ్ముకునే వైనాన్ని మీడియా సాక్షిగా బయట పెట్టింది. వెనువెంటనే రంగంలోకి దిగి సున్నం చెరువు చెంత నీటి దందాకు చెక్ పెట్టింది. సీఎంసీ, రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి హైడ్రా సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించింది. ఇళ్లలో బోర్లు వేసి.. గుట్టు చప్పుడు కాకుండా దశాబ్దాలుగా సాగుతున్న అక్రమ నీటి వ్యాపారానికి హైడ్రా ఎట్టకేలకు చెక్ పెట్టింది. అక్రమంగా వేసిన బోర్లను పదుల సంఖ్యలో తొలగించింది. శనివారం మధ్యాహ్నానికి మొత్తం 15 బోర్లను ప్రత్యక్షంగా తొలగించిన హైడ్రా.. పరోక్షంగా పదుల సంఖ్యలో బోర్లను అనుసంధానం చేసే భూగర్భ పైపులను తొలగించింది. ఈ సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగించాలని నిర్ణయించింది.

**అక్రమ నీటి దందాతో సున్నం చెరువును ఖాళీ**

సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే పదుల సంఖ్యలో బోర్లు వేసి.. దుర్గంధ భరిత నీటి దందాకు హైడ్రా గతంలోనే చెక్ పెట్టింది. కాలుష్య నియంత్రణ మండలి ద్వారా అక్కడి బోరు నీటిని పరీక్షించి ప్రమాదకర, ప్రాణాంతక రసాయనాలున్నాయని తేల్చి చెప్పింది. కాడ్మియం, సీసం, నికెల్ వంటి లోహాలు అధికంగా ఉన్నాయని రుజువు చేసింది. ఈ నీళ్లు తాగితే కాలేయ సమస్యలు... క్యాన్సర్ వంటి ప్రమాదకర రోగాలతో పాటు.. గర్భస్రావాలు జరుగుతాయి. ఇలాంటి నీళ్లను మాధాపూర్‌లోని హాస్టళ్లకు, హోటళ్లకు సరఫరా చేసి సొమ్ము చేసుకునే వారికి హైడ్రా చెక్ పెట్టింది. శనివారం నవభారత్‌నగర్, బోరబండ్ ఫేజ్ 3 ప్రాంతాల్లో ఉన్న బోర్లను తొలగించింది. సున్నం చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తున్న క్రమంలో అందులోని 10 అడుగుల మేర పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించింది. దీంతో చెరువులో నీరు భూగర్భంలోకి ఇంకడం మొదలయ్యింది. భూగర్భ జలాలు పెరిగాయి. అయితే ఈ ఫలాలు అక్కడి నివాసితులకు దక్కకుండా.. నీటి వ్యాపారులు చేసినవైనంపై హైడ్రాకు ఫిర్యాదులందాయి. పదుల సంఖ్యలో నీటి ట్యాంకర్లు తరలించి నీటిని తోడేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా చర్యలు తీసుకుంది.

**బెడ్ రూంలు, ఇంటి గదుల్లో బోర్లు**

సున్నం చెరువు చెంత నివాసాలలో ఆశ్చర్యం కలిగించే విధంగా బోర్లున్నట్టు హైడ్రా గుర్తించింది. నిద్రపోయే బెడ్ల కింద, వంటగదుల్లో బోర్లును గమనించింది. నీటి సంపులో భారీ బోర్లు.. ఇలా నీటి దందా కొనసాగిన తీరు కనిపించింది. స్థానికుల ముందే వాటిని తొలగించింది. బోర్లకు బిగించిన మోటార్లతో సహాతొలగించి నీటి దందాకు హైడ్రా చెక్ పెట్టింది. శనివారం ఉదయం 6.30 గంటలకు ప్రారంభించిన ఆపరేషన్‌ను శనివారం సాయంత్రం వరకూ కొనసాగించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గతంలో 60 అడుగుల్లో నీల్లు పడేవి.. ఇప్పుడు 600ల అడుగులు వెళ్లినా బోర్లు పడట్లేదని వాపోయారు. బోర్లు ఎండిపోయి.. మోటార్లు కాలిపోవడంతో నీళ్లను కొనుక్కొంటున్నామని.. వాళ్లు మాత్రం నీటిని అమ్ముకుంటున్నారని వాపోయారు. సున్నం చెరువులో నీటి నిల్వలపైనా అక్రమ నీటి దందా ప్రభావం పడుతోందని వాపోయారు. వర్షాకాలం ఆదిలో పడిన వర్షంతో కొంతమొత్తంలో చేరిన నీటిని కూడా పరిసరాల్లో వేసిన భారీ బోర్లు గుంజేశాయని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పదుల సంఖ్యలో ట్యాంకర్లను నింపే కార్యక్రమాలు చేయడంతో తమకు దారిలేకుండా చేస్తున్నారని పలువురు వాపోయారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు పడక తాగు నీటి కష్టాలు రాకముందే హైడ్రా ఇలాంటి చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ట్యాంకర్ల ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు కఠిన చర్యలు

**నవంబర్ 1 నుంచి నిబంధనల ఉల్లంఘనకు రూ.5 వేల జరిమానా**

**ప్రతి నీటి బొట్టును సంరక్షించడమే లక్ష్యం: జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 25:** నగరంలో తాగునీటి వృథాను అరికట్టేందుకు జలమండలి చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ముఖ్యంగా ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా సమయంలో జరుగుతున్న వృథాను నివారించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అక్టోబర్ 24న సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జలమండలి పరిధిలోని కొన్ని నీటి ట్యాంకర్లలో సామర్థ్యానికి మించి నీటిని నింపడం, మరికొన్ని ట్యాంకర్లకు మూతలు లేకపోవడం లేదా వాటిని సరిగా మూసివేయకపోవడం వల్ల రవాణా సమయంలో నీరు రహదారులపై వృథాగా పోతున్నట్లు జలమండలి గుర్తించింది. దీనివల్ల విలువైన తాగునీరు వృథా కావడంతో పాటు రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్యాంకర్లలో నీటి నింపుదల, రవాణా సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను అమలు చేయాలని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల జనరల్ మేనేజర్లను ఆదేశించింది.

**నవంబర్ 1 నుంచి జరిమానాలు:**

ట్యాంకర్ల ద్వారా నీటి వృథాకు పాల్పడినట్లు గుర్తిస్తే 2026 నవంబర్ 1 నుంచి సంబంధిత ట్యాంకర్ యజమానికి రూ.5 వేల జరిమానా విధించనున్నారు. అదే ట్యాంకర్ రెండోసారి నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తిస్తే రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయనున్నారు. నీటి లీకేజీలు ఉన్న ట్యాంకర్లను, మూతలు లేని లేదా సరిగా మూసివేయని ట్యాంకర్లను ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నింపుదలకు అనుమతించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నీరు వృథా కాకుండా ట్యాంకర్ యజమానులు, డ్రైవర్లు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జలమండలి పరిధిలోని అన్ని ఫిల్లింగ్ స్టేషన్ల మేనేజర్లు, ఇన్‌చార్జ్‌లు ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ట్యాంకర్లలో నీటిని నింపే ముందు లీకేజీలు, మూతల పరిస్థితిని పరిశీలించాలని, లోపాలు గుర్తించినట్లయితే వాటిని సరిచేసే వరకు నీటి నింపుదలకు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఈ ఆదేశాల అమలును సంబంధిత డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు పర్యవేక్షించాలని సూచించారు. ట్యాంకర్ అసోసియేషన్లు సైతం తమ సభ్యులకు నిబంధనలపై అవగాహన కల్పించి, నీటి వృథా నివారణకు సహకరించాలని కోరారు.

**నీటి సంరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం:**




ప్రస్తుత నీటి వనరుల పరిస్థితుల దృష్ట్యా ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జలమండలి స్పష్టం చేసింది. ప్రజలకు సరఫరా చేసే తాగునీరు రవాణా సమయంలో వృథా కాకుండా చూడటం ట్యాంకర్ యజమానులు, డ్రైవర్ల బాధ్యత అని పేర్కొంది. నీటి పొదుపు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని, జారీ చేసిన మార్గదర్శకాలను సంబంధిత అధికారులు, ట్యాంకర్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని జలమండలి సూచించింది. రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే ట్యాంకర్ రిజిస్ట్రేషన్ రద్దు. నీటి లీకేజీలు ఉన్న, మూతలు సరిగా లేని నీటి నింపుదల నిలిపివేత. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద పకడ్బందీ పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు.

# హైదరాబాద్‌లోని బార్‌లో తుపాకీతో బెదిరింపులు.. కలకలం!



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 25** హైదరాబాద్,సోమాజిగూడలోని హెడ్‌క్వార్టర్స్ బార్ అండ్‌రెస్టారెంట్‌లోతుపాకీ తోఓవ్యక్తిహల్‌చల్ చేసినఘటనకల కలంరేపింది. అక్టోబర్ 24 అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో రెండో అంతస్తులో కస్టమర్ల మధ్యవాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో బార్ సిబ్బంది జోక్యంచేసుకు నిఇరువర్గాలను బయటకు పంపించారు. అనంతరం వారిలో ఒకరు సెల్లార్‌లో పార్క్ చేసిన తన మహీంద్రా థార్ వాహనం వద్దకు వెళ్లి రివాల్వర్ తీసుకునితిరిగిరెస్టారెం ట్‌లోకిప్రవేశించేం దుకుప్రయత్నించినట్లు ఫిర్యాదులోపేర్కొన్నారు గ్రౌండ్ ఫ్లోర్‌లో బౌన్సర్ గణేష్ అతడిని అడ్డుకుని సెల్లార్ వైపు తీసుకెళ్లారు. అయితే రాత్రి 12:40 గంటల సమయంలో అతడు మళ్లీ సెల్లార్‌లోకి వెళ్లి కస్టమర్లు, బౌన్సర్లపై రివాల్వర్ చూపిస్తూ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బిల్లు రూపంలో చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే కాల్చి చంపుతాననిహెచ్చరిం చినట్లుఫిర్యాదులో ఎర్కొన్నారు. దీంతో అక్కడున్న కస్టమర్లు, సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌లోని ఓవైసీ కాలనీ, అచిరెడ్డినగర్‌కు చెందినమహమ్మద్‌షానవాజ్ (24)గా గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడి వద్ద నుంచి రివాల్వర్‌ను స్వాధీనం చేసుకుని, మహీంద్రా థార్ వాహనంతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బార్ బౌన్సర్ బచ్చు బంటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తుపాకీతో బెదిరింపులకు పాల్పడిన ఘటనపై పోలీసులు తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంది.

# చిత్ర లేఅవుట్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

## పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి -సన్నాయి హనుమంతరావు

**జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా మీడియాటుడేఅక్టోబర్ 25 న్యూస్:** ఆర్కే పురం డివిజన్ పరిధిలోని చిత్ర లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర లేఅవుట్‌కు చెందిన నివాసితులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు, కాలనీ నివాసితులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. ఒకే వేదికపై కలుసుకున్న నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పరస్పరం పలకరించుకుంటూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సమ్మేళనం ద్వారా స్థానికంగా నాయకులు, కార్యకర్తలు, నివాసితుల మధ్య పరస్పర సంబంధాలు మరింత బలోపేతం కావడానికి అవకాశం ఏర్పడింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారితో స్థానిక నాయకులు, కార్యకర్తలు, చిత్ర లేఅవుట్ నివాసితులు ఆత్మీయంగా మమేకమయ్యారు. కాలనీకి చెందిన పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. చిత్ర లేఅవుట్‌లో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం స్థానిక నాయకులు, కార్యకర్తలు, నివాసితుల కలయికకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ




కార్యకర్తలు, చిత్ర లేఅవుట్ నివాసితులు, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానానికి సంగీత రూపం.. సబితా ఇంద్రారెడ్డిపై ప్రత్యేక గీతం ఆవిష్కరణ

## సబితా మేడంపై అభిమానాన్ని పాట రూపంలో చాటుకున్న అక్కల సంధ్యారాణి -- వినోద్ కుమార్ దంపతులు

**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 25 న్యూస్:** అభిమానానికి ఎన్నో రూపాలు.. ఆ అభిమానాన్ని వ్యక్తపరచడానికి ఎన్నో మార్గాలు! తమ అభిమాన నాయకురాలిపై ఉన్న ఆత్మీయతను, అభిమానాన్ని సంగీత రూపంలో వ్యక్తపరుస్తూ అక్కల సంధ్యారాణి -- వినోద్ కుమార్ దంపతులు ప్రత్యేక గీతాన్ని రూపొందించారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారిపై తమకున్న అభిమానాన్ని ఈ ప్రత్యేక పాట ద్వారా చాటుకోవడం విశేషంగా నిలిచింది. సబితా ఇంద్రారెడ్డి గారిపై తమకున్న అభిమానాన్ని అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో అక్కల సంధ్యారాణి -- వినోద్ కుమార్ దంపతులు ప్రత్యేకంగా ఈ గీతాన్ని రూపొందించారు. వనపర్తిలోని అక్షయ రికార్డింగ్ స్టూడియో ద్వారా పాటను సిద్ధం



చేయించారు. తమ అభిమానాన్ని మాటలకే పరిమితం చేయకుండా, సంగీతం ద్వారా వ్యక్తపరచాలనే ఆలోచనతో ఈ ప్రత్యేక గీతాన్ని రూపొందించడం వారి అభిమానానికి నిదర్శనంగా నిలిచింది.

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా గీతావిష్కరణ**

ఈ సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఆదివారం శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. తమ అభిమాన నాయకురాలి చేతుల మీదుగా పాట విడుదల కావడంతో అక్కల సంధ్యారాణి -- వినోద్ కుమార్ దంపతులకు ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిలిచింది. తమ అభిమాన నాయకురాలిపై పాటను రూపొందించి, ఆమె చేతుల మీదుగా విడుదల చేయించడం ద్వారా ఈ దంపతులు తమ అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. రాజకీయ నాయకులపై అభిమానాన్ని వివిధ రూపాల్లో వ్యక్తపరిచే క్రమంలో, ప్రత్యేక గీతాన్ని రూపొందించడం ద్వారా తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకోవడం విశేషం.

**అభిమానాన్ని చాటుకున్న దంపతులకు అభినందనలు**

సబితా ఇంద్రారెడ్డి గారిపై తమకున్న అభిమానాన్ని పాట రూపంలో వ్యక్తపరిచిన అక్కల సంధ్యారాణి -- వినోద్ కుమార్ దంపతుల ప్రయత్నాన్ని పలువురు అభినందిస్తున్నారు. అభిమానాన్ని సంగీతంతో మేళవించి ప్రత్యేక గీతాన్ని రూపొందించడం అభినందనీయమని పేర్కొంటున్నారు. అభిమానం మాటల్లోనే కాదు.. పాటలోనూ పలుకుతుందని చాటిచెప్పిన ఈ ప్రత్యేక గీతం ఆవిష్కరణ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఎల్‌నినో ప్రభావంతో 2027లో తీవ్ర వడగాలుల ముప్పు.. వేసవిపై పెరుగుతున్న ఆందోళన



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 25** నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ డిసస్టర్ మానేజ్మెంట్ (జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ) పరిశోధన ప్రకారం బలమైన ఎల్‌నినో ముగింపు దశ తర్వాత వచ్చే వేసవిలో ఉష్ణోగ్రతలు, వడగాలుల తీవ్రత పెరిగే అవకాశముంది. ముఖ్యంగా ఏప్రిల్--జూన్ మధ్య ఈ ప్రభావంకనిపించొచ్చు. ఎల్‌నినో సమయంలో పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈమార్పులు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల పైప్రభావంచూపి స్తాయి. ఎల్‌నినోబలహీనపడిన తర్వాతి ఏడాదిలో కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తగ్గి,నేలలోతేమతగ్గేపరిస్థితులుఏర్పడొచ్చు. నేలలో తేమ, మేఘాలు తగ్గితే సూర్యరశ్మి ప్రభావం పెరిగి భూమి ఉపరితలం వేగంగా వేడెక్కే అవకాశం ఉంటుంది. గత వాతావరణ గణాంకాల్లో ఎల్‌నినో ముగింపు దశ తర్వాత వడగాలుల రోజులు పెరిగిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా వాయవ్య, మధ్య, దక్షిణ-మధ్య భారతంలో ఈ ముప్పు ఎక్కువగాఉండొచ్చు. ఉష్ణోగ్రతలు 40, 42, 45 డిగ్రీల సెల్సియస్ దాటే రోజులు పెరిగే ప్రమాదం ఉంది. అయితే దేశమంతటా ఇదే పరిస్థితి తప్పనిసరిగా ఉంటుందనిచెప్పలేం. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి. దీని ప్రభావం వచ్చే వేసవిపై పడే అవకాశముంది. 2027 వేసవిలో తీవ్ర వడగాలుల ముప్పును తక్కువగా అంచనా వేయలేం. కానీ వాటి తీవ్రత, ప్రభావిత ప్రాంతాలు భవిష్యత్ వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి.

# ఖైరతాబాద్ నియోజకవర్గం లో మాదిగల అలయ్ బలాయ్ కార్యక్రమంలో డాక్టర్ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 25:** అలయ్ బలాయ్ అంటే ఆత్మీయత.. అలయ్ బలాయ్ అంటే ఐక్యత.. అలయ్ బలాయ్ అంటే సోదరభావం అని మనమ ందరం ఒకే సమాజానికి చెందినవారిగా, ఒకరి కష్టాల్లో మరొకరు తోడుగా నిలుస్తూ, ఒకరి విజయాన్ని మరొకరు మన విజయంగా భావిస్తూ ముందుకు సాగాలి అని డాక్టర్ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అన్నారు మాదిగ సమాజానికి గొప్ప చరిత్ర ఉంది. ఎన్నో కష్టాలు, ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా సమాజ అభివృద్ధి కోసం మన పూర్వీకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలి. మన సమాజానికి విద్యే బలం.. ఐక్యతే ఆయుధం.. ఆత్మగౌరవమే మన గుర్తింపు! అని అన్నారు. మన హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య మార్గంలో ఐక్యంగా ముందుకు సాగాలి. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, గౌరవప్రదమైన జీవనం ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలి అని అన్నారు. ఈ అలయ్ బలాయ్ కార్యక్రమం ద్వారా మన మధ్య ఆత్మీయ సంబంధాలు మరింత బలపడాలి. పరస్పర సహకారం పెరగాలి. మన సమాజంలో ఐక్యత, చైతన్యం, అభివృద్ధి మరింత విస్తరించాలి అని డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. ఈ కార్యక్రమం లో అంజన్న, నవీన్, కుమార్ తదితరులు

# మాజీ మంత్రి కొండా సురేఖ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తో భేటీ



**మీడియా టుడే న్యూస్ సైదాపూ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 25** ఏఐసీసీ కార్యదర్శి,సచిన్ సావంత్,ని మాజీమంత్రి వర్యులు, వరంగల్ తూర్పు నియోజకవర్గశాసనసభ్యురాలుకొండాసురేఖమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాగిన ఈ భేటీలో అనేక కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేయడం,పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో సహా అన్ని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, వరంగల్ జిల్లా రాజకీయ పరిస్థితులు, రాబోయే గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీకి మరింత దగ్గర చేయాలని సావంత్ సూచించగాతప్పకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కొండా సురేఖ తెలిపారు.

# మూసాపేట్ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్, అక్టోబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)** మూసాపేట్‌లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని కూకట్‌పల్లి నియోజ కవర్గ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి దర్శించు కున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల భిక్షపతి గౌడ్, ఆయన కుమారుడు రాచమల్ల శేఖర్ గౌడ్ ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారుఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆత్మీయ ఆహ్వానం పలికి, అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల భిక్షపతి గౌడ్, రాచమల్ల శేఖర్ గౌడ్‌లకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, ఏ-బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, తూము మనోజ్, తూము ఎల్లారావు, సుభాష్ గౌడ్, అడ్వకేట్ రఘుపతి రెడ్డి, శ్రీధర్ చారి, అల్లాపూర్ మొయిజ్, షేక్ జాకీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెర్రిపాటి రాజు, కూకట్‌పల్లి రాజు, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్యాణ్ బాబు, వసంత్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసిన షేక్ హాజీ బాబా

## ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థన





**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 25 న్యూస్:** మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా ఆదివారం మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఉన్న ప్రముఖ హజరత్ సయ్యదినా మొహమ్మద్ షానూర్ హంవి ఖాద్రీ (రహమతుల్లా అలై) దర్గాను, ముంబైలోని ప్రసిద్ధ హజరత్ పీర్ హాజీ అలీ షా భూఖరి (రహమతుల్లా అలై) దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పవిత్ర దర్గాల సందర్శన సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి, ప్రజల సంక్షేమం, కుటుంబాల అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం దైవ ఆశీస్సులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబాతో పాటు మహేశ్వరం గ్రామంలోని చోటీ మసీదు మౌజాన్ సాహెబ్ సయ్యద్ షబాజ్ అలీ, గ్రామ యువకులు సయ్యద్ జుబేర్ అలీ, మహమ్మద్ అబ్బాస్ ఖురేషి, మహమ్మద్ రజాక్ ఖురేషి, షేక్ జుబేర్, మహమ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారంఅక్టోబర్ 26, 2026

## నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలిపించాలని విస్తృత ప్రచారం**



**కోదాడ, అక్టోబర్ 25 (మీడియా టుడే)-:**
జాబ్ క్యాలెండర్ను అమలు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మొండి చేయి చూపిందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పైడిమర్రి సత్య బాబు,విమర్శించారు.. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు పై అవగాహన కల్పిస్తూ పట్టభద్రుల బీ ఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలిపించాలని పట్టభద్రులను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.. బీ ఆర్ఎస్ హయాంలో ఎంపికచేసిన ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు... నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై పోరాడిన చరిత్ర రాకేష్ రెడ్డి కి ఉందన్నారు.. శాసనమండలిలో తన వాణి ని వినిపించి విద్యార్థి యువత సమస్యలు పరిష్కరించే సత్తా ఆయనకు ఉందన్నారు.. వాస్తవాలను గమనంలోకి తీసుకొని పార్టీలకతీతంగా యువత విద్యావంతుడు రాకేష్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చీమ నరేష్ ఉపేందర్ గౌడ్ కరీముల్లా అలవాల వెంకట్ ,బత్తుల ఉపేందర్ ,సాధిక్ ,చలిగంటి వెంకట్ అబ్బు శ్రీకాంత్ రాజు నాగుల్ రాజేష్ రమేష్ సైదులు నరసయ్య సిద్దు వీరబాబు శంబయ్య శ్రీను సుధాకర్ వెంకన్న పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన బీజేపీ నాయకులకు సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.





**కూకట్‌పల్లి, అక్టోబర్ 25, (మీడియా టుడే ప్రతినిధి)**
నూతన బాధ్యతలు చేపట్టిన బీజేపీ నాయకులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించారు.రంగారెడ్డి జిల్లా అర్బన్ యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా పంతంగి హర్ష యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడిగా ఈలగల సాయి ప్రసాద్ నియమితులయ్యారు.సోషల్ మీడియా కన్వీనర్‌గా ఇప్పిలి సాయికుమార్, ఓల్డ్ బోయినపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా శేఖర్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని రాజేశ్వరరావు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు.పదవుల కంటే పార్టీ కోసం చేసే నిస్వార్థ సేవ ముఖ్యమని పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

## అయోధ్య--కాశీ యాత్ర బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**45 వృద్ధ ఆర్యవైశ్య జంటలకు ఉచితంగా పుణ్యక్షేత్రాల దర్శనం**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 25 :**
కరీంనగర్‌లోని గంప నారాయణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 45 ఆర్యవైశ్య వృద్ధ జంటలకు ఉచితంగా నిర్వహిస్తున్న అయోధ్య--కాశీ విశ్వేశ్వర యాత్రకు బయలుదేరిన రెండు బస్సులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మేయర్ తో కలిసి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 45 వృద్ధ వైశ్య జంటలను ఉచితంగా అయోధ్య--కాశీ పుణ్యక్షేత్రాల యాత్రకు తీసుకువెళ్లడం అభినందనీయమన్నారు. వృద్ధులకు ఆధ్యాత్మిక యాత్రను అందుబాటులోకి తీసుకువచ్చి, వారి పుణ్యక్షేత్రాల సందర్శన ఆకాంక్షను నెరవేర్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా, పుణ్య కార్యక్రమాన్ని చేపట్టిన గంప నారాయణ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు గంప శ్రీనివాస్ ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి ఏఎంసీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సన్మానం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 25 :**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగాచైర్మెన్ మాతంగి శిరీష అనిల్, వైస్ చైర్మెన్ పర్శ సంతోష్ తోపాటు డైరెక్టర్లు జిల్లా రాజేశ్వరి, దేశరాజు అనిల్, నందికొండ తిరుపతిరెడ్డి, మైసంపల్లి తిరుపతి, ఇస్కిల్ల ఐలయ్య, జీల లింగం, రెడ్డి రామకృష్ణారెడ్డి, మహమ్మద్ సాదిక్, కుంట హరికృష్ణ, ఎలకంటి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి కృష్ణారావు, గుండా వెంకట్ రెడ్డిలనుఎమ్మెల్యే సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, బెజ్జంకి పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నబోయినపెల్లిలో ప్రారంభమైన వరి కోతలు

**సన్నధాన్యానికి క్వింటాకు రూ.3,500 ధర.. ఈసారైనా గిట్టుబాటు అవుతుందని రైతుల ఆశాభావం!**




**మీడియా టుడే, ములుగు జిల్లా:**
ములుగు జిల్లా చిన్నబోయినపెల్లి గ్రామంలో వరి కోతలు ప్రారంభం కావడంతో పల్లె పల్లెలో పంటల సందడి నెలకొంది. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికందే సమయం రావడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. పొలాల్లో వరి కోతలు మొదలవడంతో గ్రామంలో వ్యవసాయ వాతావరణం ఉత్సాహంగా మారింది. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుందనే ఆశతో రైతులు పంట కోత పనుల్లో నిమగ్నమయ్యారు.

**కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనే ఆశ..**
వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు ప్రతి పంట కాలం ఎంతో కీలకం. విత్తనాలు వేయడం మొదలుకొని పొలం దున్నడం, నాట్లు వేయడం, ఎరువులు, పురుగుమందులు వినియోగించడం, పంటకు నీరు అందించడం వరకు ఎన్నో వ్యయప్రయాసలను ఎదుర్కొంటూ రైతులు పంటను సాగు చేస్తారు. ప్రకృతి అనుకూలిస్తేనే పంట చేతికొస్తుంది. తీరా పంట పండిన తర్వాత మార్కెట్లో సరైన ధర లభిస్తుందా లేదా అన్న ఆందోళన రైతులను వెంటాడుతూనే ఉంటుంది.
ఈ నేపథ్యంలో చిన్నబోయినపెల్లి గ్రామంలో వరి కోతలు ప్రారంభం కావడం రైతుల్లో కొత్త ఆశలను నింపుతోంది. సన్నధాన్యానికి క్వింటాకు సుమారు రూ.3,500 ధర పలుకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ ధర కొనసాగితే తమకు కొంతమేర ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, సాగు కోసం పెట్టిన పెట్టుబడులు తిరిగి వచ్చే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**సన్నధాన్యానికి మంచి ధర లభిస్తేనే రైతుకు మేలు..**
ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కూలీల ఖర్చులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, సాగునీటి ఖర్చులు రైతులకు భారంగా మారుతున్నాయి. ఇన్ని కష్టాలను భరిస్తూ పండించిన పంటకు ఆశించిన ధర లభిస్తేనే రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుంది. ఈసారి సన్నధాన్యానికి లభిస్తున్న ధర తమకు కొంత ఊరటనిస్తోందని రైతులు అభిప్రాయపడుతున్నారు.పంట కోతలు పూర్తయి ధాన్యం విక్రయించే సమయానికి కూడా ఇదే ధర కొనసాగాలని రైతులు కోరుకుంటున్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, తూకంలో పారదర్శకత పాటిస్తూ, రైతులకు సకాలంలో డబ్బులు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు.

**పల్లెల్లో వ్యవసాయ సందడి.. రైతన్నల్లో కొత్త ఉత్సాహం!**
వరి కోతలు ప్రారంభం కావడంతో చిన్నబోయినపెల్లి గ్రామంలోని పొలాలు కోతలతో కళకళలాడుతున్నాయి. పండిన పంటను ఇంటికి చేర్చుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. తమ చెమటకు తగిన విలువ దక్కి, కుటుంబ అవసరాలు తీర్చుకోవడంతో పాటు వచ్చే పంటకు పెట్టుబడి సమకూరుతుందని ఆశిస్తున్నారు.సన్నధాన్యానికి మంచి ధర లభిస్తే రైతులకు కొంతమేర ఆర్థికంగా అండ లభించడమే కాకుండా వ్యవసాయం పట్ల మరింత నమ్మకం పెరుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించి రైతన్నల కష్టాలు కొంతైనా తగ్గినప్పుడే పల్లెల్లో నిజమైన పండుగ వాతావరణం నెలకొంటుందని చెబుతున్నారు. మొత్తానికి, చిన్నబోయినపెల్లి గ్రామంలో ప్రారంభమైన వరి కోతలు రైతుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. సన్నధాన్యానికి క్వింటాకు రూ.3,500 ధర లభిస్తోందన్న ఆశతో ఈసారి తమకు గిట్టుబాటు అవుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఆశలు నిజమై, పండించిన ధాన్యానికి మంచి ధర లభించి, వారి ఇళ్లలో సంతోషం వెల్లివిరియాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయండి

**మానకొండూర్ ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని**

**మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ - డాక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు.**






**మానకొండూర్ మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 25.**
మానకొండూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చైర్మన్ గా రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ గా రేమిడి శ్రీనివాస్ రెడ్డితోపాటు నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీని సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు పక్షపాతిగా పనిచేశారని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పయనిస్తున్నారని చెప్పారు.రేవంత్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి అయ్యాక తొలి సంతకం ఉచిత విద్యుత్ పై చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని కవ్వంపల్లి చెప్పారు. పంటల సాగు, మందుల కొనుగోళ్లకే పెట్టుబడి సరిపోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అంతేకాకుండా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నారని,ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, అలాగే 24 గంటల్లోనే కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బు రైతులకు జమ అవుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. రైతులను మరింత ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తున్నదని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేపట్టిన సంక్షేమ పథకాలతో రైతుల కళ్ళల్లో సంతోషం, ఆనందాన్ని చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కనుకనే రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పాటు పడుతున్నాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.కష్టపడితే గాని పదవి ఇవ్వలేని ఈ రోజుల్లో పదవుల పంపకం కత్తి మీద సాములా మారిందని ఎమ్మెల్యే సత్యనారాయణ పేర్కొన్నారు. గత సంవత్సర మానకొండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఒక బీసీ బిడ్డకు ఇవ్వగా, ఈసారి ఎస్టీ బిడ్డకు అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు. కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు తప్పక వస్తాయని అని చెప్పారు.నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏఎంసి చైర్మన్ గా రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ గా రేమిడి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు గా ఎర్రాల కవిత, తమ్మిశెట్టి రాజేశ్, రామినేని రమణ, కనకం అశోక్, రేపాక రాజేశ్వర్, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మందల సంపత్ రెడ్డి, ముక్కెర సతీష్ కుమార్, ఆరవేణి రామాంజయ్య, దూలం వీరస్వామి, విశ్వనాథుల వీర కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి వేగవంతం అయిందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలతో పాటు ఎప్పటికప్పుడు రైతుల పక్షాన నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏఎంసీ నూతన పాలకవర్గంసంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేయాలని ఆయన సూచించారు.టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూపదవుల పంపకంతో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సమతుల్యత పాటిస్తున్నారని కొని కొనియాడారు.ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని, ఇదే వొరవడిని కొనసాగించాలని ఆయన కోరారు.నూతన చైర్మన్ రేవెల్లి రాజలింగం మాట్లాడుతూప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులకు చేస్తే ఎందుకు శాయశక్తుల ప్రయత్నిస్తానని చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడతానాని ఆయన హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతుబిడ్డగా తనకు ఈ పదవి నాకు దక్కిందని, ఇందుకు గాను ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో దళారీ వ్యవస్థ లేదని, రైతులకు అన్ని రకాల పేర్లు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్ నినో ప్రభావం రానున్న రోజుల్లో తీవ్రంగా ఉండబోతున్నదని, ఈ నేపథ్యంలో రైతులు మరింత అప్రమత్తంగా ఉంటూ కరెంటు , నీటిని పొదుపుగా వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆకులనరసయ్య జిల్లా మార్కెటింగ్ అధికారితోపాటు తహసిల్దార్ కె.విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య(మాన కొండూర్), ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి (ఊటూరు), గంగుల రామ్ రెడ్డి, రెడ్డి(గట్టు దుద్దెనపల్లి), రొంటాల లక్ష్మారెడ్డి(దేవంపల్లి), కీసర సంపత్ (తాడికల్), ఊట్కూరి వెంకటరమణారెడ్డి (ఇల్లంతకుంట), ఒగ్గు దామోదర్ (బెజ్జంకి), ఏఎంసి చైర్మన్లు మాతంగి శిరీష అనిల్, అంతగిరి సాహిత్య వినయ్ కుమార్,సర్పంచుల ఫోరం మండల చైర్మన్ పెంచాల కిషన్, పార్టీ రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జాతండాలో మహిళ అనుమానాస్పద మృతి

**తల్లిని తండ్రే హత్య చేసి సాక్ష్యాలు మాయం చేశాడని కుమారుడి ఫిర్యాదు**



**పర్వతగిరి అక్టోబర్ 25, మీడియా టుడే**
వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల పరిధిలోని అర్జాతండాలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. తన తల్లిని తండ్రే హత్య చేసి, ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడని మృతురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. అర్జాతండాకు చెందిన పాల్య పూలమ్మ (53) కూలి పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఆమె భర్త పాల్య బాలు (60) తన భార్యను బండిపై తీసుకెళ్తూ కిందపడినట్లు చిత్రీకరించి, ఏనుగల్లులోని ఓ ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడ పరీక్షించిన వైద్యుడు ఆమెకు స్పృహ లేకపోవడంతో మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం 108 సిబ్బందిని సంప్రదించగా, వారు వచ్చి పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ విషయాన్ని పాల్య బాలు తన కుమారుడు పాల్య నవీన్‌కు ఫోన్ ద్వారా తెలియజేయడంతో అతను అక్కడికి చేరుకున్నాడు. తల్లి మృతదేహంపై మెడ కుడివైపు, ఎడమ ఛాతీపై గాయాలతో పాటు ముఖం, కాలి వేళ్ల వద్ద రక్తస్రావం అయిన గాయాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తండ్రిని ప్రశ్నించగా అక్కడి నుంచి పారిపోయాడని, తన తల్లిని తండ్రే హత్య చేసి సాక్ష్యాలను మాయం చేసేందుకు ప్రయత్నించాడని నవీన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కుమారుడి ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి, ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. పోలీసుల విచారణలో పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

## రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గసభ్యుల్ని ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర బి. సి. సంఘం కన్వీనర్ డా. కొండా దేవయ్య.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 25 :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఇటీవల గెలుపొంది, నియామకమైన సామాజిక వేత్త , ప్రముఖ ఇంజనీరు కోల అన్నారెడ్డి మరియు సాయినేని నరేంధర్ లను దక్షిణ కాశి వేములవాడ శ్రీ రాజా రాజేశ్వరి మున్నూరు కాపు సత్రం వ్యవస్థాపకులు, పటేల్స్ సంఘం అధ్యక్షులు , రాష్ట్ర బి. సి. సంఘం కన్వీనర్ డా. కొండా దేవయ్య ఆధ్వర్యం లో శనివారం శాలువా తో సత్కరించి శ్రీ రాజా రాజేశ్వరి స్వామి వారి ప్రతిమ ను జ్ఞాపిక గా అందజేసి ఘనంగా సన్మానించనైనది. ఈ సందర్భం గా కోల అన్నారెడ్డి వేములవాడ లో గల నిత్యాన్నదాన మున్నారు కాపు సత్రం ఉపాధ్యక్షులు గా కూడా సేవలు అందిస్తున్నట్లు , మరెన్నో సామజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో చిందం శ్రీనివాస్ , కర్నే రాజమౌళి పాలొన్నారు. సత్రం ఆర్గనైజింగ్ కార్యదర్శి చిలుక రమేష్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 25 (మీడియా టుడే)**



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై చర్చించారు.అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదు గురించి అవగాహన కల్పించి, వారు తమ పేర్లను నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఓటరు నమోదుపై ప్రజలకు అవసరమైన సమాచారం అందించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మంచినీరు, విద్యుత్ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు వివరించాలని సూచించారు. నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు సక్రమంగా నీటిని సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నీటిని లిఫ్ట్ చేసి ప్రజలకు అందించలేని పరిస్థితులు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసినట్లు సమాచారం.

# 31 గిన్నిస్ ప్రపంచ రికార్డులతో చరిత్ర సృష్టించిన గీతం పూర్వ విద్యార్థిని



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 25 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ (2016-2020 బ్యాచ్) అసాధారణ ఘనతను సాధించింది. ఆమె మొత్తం 31 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నట్టు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివాలి, ఆమె తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి మరో కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డు (చేతితో తయారు చేసిన మూడు వేల కాగితపు బొమ్మల అతిపెద్ద ప్రదర్శన కోసం)ను ఇటీవల అధికారికంగా అందుకున్నారు. దీంతో వారి కుటుంబం సాధించిన రికార్డుల సంఖ్య అపూర్వమైన 31కి చేరింది. ఈ ఘనతతో, భారతదేశంలో అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు కలిగిన వ్యక్తిగా శివాలి నిలిచారు. ఒరిగామి, పేపర్ ఆర్ట్ లో తన అసాధారణ ప్రతిభకు గుర్తింపు పొందిన శివాలి, సృజనాత్మకతను అంకితభావం, కచ్చితత్వం, పట్టుదలతో కూడిన ఒక అద్భుతమైన ప్రయాణంగా మలిచారు. ఆమె తన తల్లిదండ్రులతో కలిసి ఎంతో శ్రద్ధగా లక్షలాది కాగితపు కళాఖండాలను చేతితో రూపొందించి, వాటి కళాత్మక నైపుణ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును సంపాదించారు. శ్రీవాస్తవ కుటుంబానికి ఈ విజయాలు కేవలం రికార్డుల కన్నా ఎంతో ఎక్కువ. సహనం, కళాత్మక అభిరుచి, కఠోర శ్రమ, కుటుంబ సహకార బలానికి నిదర్శనంగా వారి ప్రయాణం నిలుస్తుంది. ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు గీతం నాయకత్వం, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు శివాలికి, ఆమె కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతల స్ఫూర్తిదాయక సమ్మేళనం ద్వారా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకొస్తున్న ఆమె విజయాల పట్ల వర్సిటీ వర్గాలు ఎంతో గర్వపడుతున్నాయి. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఐఎన్‌టీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దీకొండ ఉపేందర్

### కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి: ఎమ్మెల్యే

**వర్ధన్నపేట అక్టోబర్ 25 మీడియా టుడే.** వరంగల్ జిల్లా కార్మిక ఉద్యమంలో ఇల్లంద గ్రామానికి చెందిన దీకొండ ఉపేందర్‌కు కీలక బాధ్యత దక్కింది. కాంగ్రెస్ పార్టీకి, కార్మిక సంఘానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన ఐఎన్‌టీయూసీ నాయకత్వం ఉపేందర్‌ను వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి కుమారస్వామి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ నిమ్మాని శేఖర్ రావు పాల్గొన్నారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన దీకొండ ఉపేందర్‌కు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, అంకితభావాన్ని గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపేందర్‌కు అభినందనలు తెలియజేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయడంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు తుళ్ల రవి, జిల్లా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు పోషాల మధుకర్ గౌడ్, ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ చోటు తదితరులు పాల్గొని దీకొండ ఉపేందర్‌కు అభినందనలు తెలిపారు.



## తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా తాటికాయల వివేకానంద

**వర్ధన్నపేట అక్టోబర్ 25, మీడియా టుడే.**



తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా తాటికాయల వివేకానంద నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వెలమకంటి దయాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పారంది స్వామి నియామక పత్రాన్ని అందజేశారు.తాటికాయల వివేకానంద గతంలో మండల కార్యదర్శిగా, మండల అధ్యక్షుడిగా, జిల్లా కన్వీనర్‌గా, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా సంఘానికి సేవలందించారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం తాజాగా జిల్లా అధ్యక్షుడిగా నియమించింది.ఈ కార్యక్రమంలో నూతనంగా వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన ఇసంపెల్లి రమేష్, రాష్ట్ర కార్యదర్శి, ఆర్ఎస్‌పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్‌తో పాటు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్పల్లి, అక్టోబర్ 25,(మీడియా టుడే ప్రతినిధి)**



కూకట్‌పల్లి లోనీ మూసాపేట్‌లోని పాండురంగ స్వామి ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబూరావులతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా గోపాల్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తుకారాం, అరుణ్, కృష్ణ, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయం నందు ఏఐసిసి సెక్రటరీ రవీందర్ దాసు ను సన్మానించిన డిసిసి కమీటీ సభ్యులు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 25)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయం నందు డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్వర్యంలో గద్వాలకు విచ్చేసిన ఏఐసిసి సెక్రటరీ రవీందర్ దాసుని డిసిసి జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మల శ్రీనివాసులు,సెక్రటరీ మధు నాయుడు,టిపిసిసి సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ ధరూర్ రవి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

## సదర్ సమ్మేళనం నవంబర్ 10న, దీపావళి 8న తేదీల ఖరారు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 25 :**



రామచంద్రపురం డివిజన్ మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ఆవరణలో సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాగం రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం సమావేశంలో స్థానిక రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం నాడు సదర్ ఉత్సవాల యొక్క దశదిశను గ్రామ పెద్దలు, అన్ని కులాల పెద్దలు, నాయకులతో మాట్లాడారు. అందరి సమక్షంలో నవంబర్ 10 నాడు సదర్ ఉత్సవాలు, నవంబర్ 8న దీపావళి నిర్వహించాలి అని ఏకగ్రీవంగా తీర్మానం చేసి తేదీని ఖరారు చేశారు. సీఎంసీ ద్వారా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ హామీ ఇచ్చారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

### క్షేత్రస్థాయిలో పట్టభద్రులను కలిసి అవగాహన కల్పించాలి

### గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 25**



గణపురం మండల కేంద్రంలో ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియను పకడ్బం దీగా, వేగవంతంగా చేపట్టాలని జయశంకర్ జిల్లా గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ఓటరు నమోదు చేసుకోవడం అత్యంత కీలకమన్నారు. నిర్ణీత గడువులోగా అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఒక్కరు కూడా ఓటరు నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, నిరుద్యోగ పట్టభద్రులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తదితర అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టభద్రులను నేరుగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని తాళ్లపెల్లి భాస్కర్ రావు కోరారు.

## పట్టభద్రులారా.. ఓటరుగా నమోదు చేసుకోండి!

### నవంబర్ 6 చివరి తేదీ.. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంపంగి మద్దిలేటి పిలుపు

**చిన్నంబావి, మీడియా టుడే: అక్టోబర్ 25**



హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చిన్నంబావిమండలంలోని అర్హులైన పట్టభద్రుల ందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంపంగి మద్దిలేటిపిలుపునిచ్చారు .ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, విద్యావంతులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరును నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రులకు ఈ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సంపంగి మద్దిలేటి మాట్లాడుతూ.. చిన్నంబావి మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విద్యావంతులు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉండటం ద్వారా తమఅభిప్రాయాలన ు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యక్తపరిచే అవకాశంఉంటుందని తెలిపారు.ఓటరు నమోదుకుఅవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని, సంబంధితఅధికారుల సూచనల మేరకు దరఖాస్తుచేసుకోవాలని చెప్పారు. నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదుకు చివరితేదీకావడంతో అర్హులైనపట్టభద్రులు గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మండలంలోని ప్రతి అర్హుడైన పట్టభద్రుడికి ఈ సమాచారం చేరేలా యువత,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఓటరు నమోదుపై అవగాహన పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేలా కృషి చేయాలని సంపంగి మద్దిలేటి పిలుపునిచ్చారు.

## రహదారి పక్కన మాంసం దుకాణాల్లో 'మందు సిట్టింగ్'లపై మల్దకల్ పోలీసుల తనిఖీలు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 25)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో రహదారి పక్కన ఉన్న మాంసం దుకాణాల్లో మందు సిట్టింగ్‌లపై పోలీసులు ఆదివారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మల్దకల్ పోలీస్ సిబ్బంది మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న చికెన్, మటన్ దుకాణాలను వాటి అనుబంధ గదులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల ప్రాంగణంలో కస్టమర్లకు మద్యం సేవించేందుకు స్థలం కేటాయించకూడదని నిర్వాహకులకు స్పష్టం చేశారు.రహదారుల పక్కన మద్యం సేవించడం వల్ల దారిపొడవునా వెళ్లే ప్రయాణికులకు,ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలు మీరి చట్టవిరుద్ధంగా మద్యం సిట్టింగ్‌లు ఏర్పాటు చేసే దుకాణదారులపై,అక్కడ మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు

## శుభకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర




**భూపాలపల్లి / మొగులపల్లి మీడియా టుడే అక్టోబర్ 25**

మొగుళ్ళపల్లి మండలం, పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు బోయిని సుజాత శ్రీనివాస్ గార్ల కుమార్తె రిద్విక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అదే విధంగా టేకుమట్ల మండల వాస్తవ్యులు,మన తెలంగాణ రిపోర్టర్ ఎలకటి ప్రవీణ్ - ఉమ కుమార్తె చి॥ప్రశాంతి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఉప్పల్, మీడియా టుడే, 25 అక్టోబర్**

ఉప్పల్ లో ఘనంగా జరిగాయి కావున రామంతపూర్ డివిజన్ లోడే మీట్టు గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శుభాకాంక్షలు చెప్పి శాలువతో సత్కరించడం జరిగింది

## నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)**





మూసాపేట్‌లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన శాంతిపూజ, అన్నస మారా ధన కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఆలయ చైర్మన్ రాచమళ్ల భిక్షపతి గౌడ్, బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కర్కా పెంటయ్య, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు తూము సంతోష్, అస్లాం, రాచమళ్ల శేఖర్ గౌడ్, ఎల్లేష్ యాదవ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ యాదవ సంఘం అధ్యక్షుడిగా బాల్నే శ్రావణ్ ఏకగ్రీవ ఎన్నిక

**పర్వతగిరి, అక్టోబర్ 25, మీడియా టుడే**



వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని కులస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన కులస్థుల సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడిగా బాల్నే శ్రావణ్, ఉపాధ్యక్షుడిగా ఆదోండ రఘువీర్, ప్రధాన కార్యదర్శిగా దాడి రమేష్, కోశాధికారిగా ఎర్రబోయిన సంపత్, కులబొట్టు పెద్దమనిషిగా బాల్నే ఎర్రప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కుల పెద్దలకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ యాదవ సంఘం అభివృద్ధికి, కుల సోదరుల ఐక్యతకు శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దమనుషులు ఆదోండ వెంకటయ్య, పోస్ట్ బాల్నే రాజు, ఆదోండ సాయిలు, ఆదోండ సంపత్, బాల్నే యాకయ్య, బాల్నే ఐలయ్య, ఆదోండ రాజు, హరీష్, బాల్నే గడ్డం ఐలయ్య, బాల్నే వెంకన్న, బాల్నే విజయరామరాజుతో పాటు గ్రామ యాదవ కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు









**కూకట్‌పల్లి, అక్టోబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)**

మూసాపేట్‌కు చెందిన బాలాగౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనుల పరిస్థితిని పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు నూతనంగా చేరిన నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్ చెరులో సర్‌పై మేధావుల సమావేశం పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 25 :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పటాన్‌చెరులోని మున్నూరు కాపు హాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision -- SIR )పై మేధావుల సమావేశం సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా ప్రాధాన్యతను వివరించారు. ాౡ= ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నాయకులు నొక్కిచెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు సక్రమంగా అందేలా, ఓటరు జాబితా ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మేధావుల విభాగం కన్వీనర్ వెంకటేష్, బీజేపీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, కుమార్, దేవేందర్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డితో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, విద్యావంతులు పాల్గొన్నారు.

## మేయర్ లక్ష్యంగా మున్నూరు కాపులుఆర్ జె సి కృష్ణ

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**



ఖమ్మం : ఆర్ జె సి కృష్ణ నివాసంలో ఆర్ జె సి కృష్ణ అధ్యక్షతన కొండ దేవయ్య మున్నూరు కాపు సంఘ జిల్లా ముఖ్య నాయకులు తో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మున్నూరు కాపులను ఐక్యం చేసి ఒక రాజకీయ శక్తిగా తయారవ్వాలని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఇతర కులాలను కలుపుకొని మేయర్ లక్ష్యంగా ఎదగాలని ఆర్ జె సి కృష్ణ అభిప్రాయపడ్డారు.శెట్టి రంగారావు మాట్లాడుతూ అతి త్వరలో కొండా దేవయ్య మున్నూరు కాపు సంఘాన్ని విస్తృత పరుస్తామని తెలియజేశారు.మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ సంఘాశీ నిర్మాణం జరగాలని వ్యక్తి ఆరాధన మూడు కుటుంబాల పాలనతో మున్నూరు కాపుల చరిత్ర తెలియని వారు నడిపే సంస్థలాగా ఉండకూడదని అన్నారు .పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన సంఘాన్ని సేవా రంగంలో ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు లక్కినేని సుధీర్ మాట్లాడుతూ పదేళ్లపాటు సంగం నిర్వీర్యం చేశారని అన్నారు.రాపర్తి శరత్ మాట్లాడుతూ సంఘాన్ని ఖమ్మం పట్టణానికి పరిమితం కాకుండా జిల్లావ్యాప్తంగా విస్తృతపరచాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమాల్లో కనిశెట్టి నరసయ్య సాగర్ పిన్ని కోటేశ్వరరావు మాటేటి కిరణ్ లక్కినేని సుధీర్ శ్రీదేవి పసుపులేటి నాగరాజు ఎర్ర జ్ఞానేశ్ నాలం సతీష్ గుండెపునేని రాజా తాళ్లూరి రవి మేకల శంకర్ బాబు ఎండిఓ రవి రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు వరప్రసాద్ మూలగుండ్ల శ్రీహరి కనకం భద్రయ్య రాగం శ్యామ్ వెన్న పండు శ్రీధర్ మూగల శ్రీను రావూరి నరసింహారావు ఉప్పు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

## యూత్ అధ్యక్షునిగా తెలగమల్ల నరేందర్ - అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం



**యాచారం, అక్టోబర్ 25(మీడియా టుడే)**
మండలం నందివనపర్తి గ్రామంలో జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సీనియర్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా తెలగమల్ల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా శెట్టిమల్ల శ్రీకాంత్ ,ఉపాధ్యక్షులుగా గుండె సుభాష్, ప్రశాంత్, కోశాధికారిగా బండి కాశినాదం, సహాయ కార్యదర్శిగా భూపతి శ్రావణ్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శులుగా మరాటి నరసింహ, భూపతి రాములు, కృష్ణ, క్రీడా కార్యదర్శిగా భూపతి గౌతమ్, శ్రీశైలం, మరాటి అరుణ్, పంబాల శివలింగం,ప్రచార కార్యదర్శులుగా భూపతి భరత్, నందు, పెరుమాండ్ల మధుకర్,మెంటర్లుగా పంబాల యాదయ్య, హరి ప్రసాద్, సలహాదారులుగా మరాటి యాదయ్య, భూపతి దాసు, నాగరాజు, తెలగమల్ల రవీందర్, కాలె యాదయ్య, గోరటి వెంకటేశం, బండి అలెగ్జాండర్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తెలగమల్ల నరేందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సీనియర్ సభ్యులకు, యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానని, యువతలో విద్య, ఐక్యత, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ముందుంటానని అన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ గ్రామ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సభ్యులందరినీ కలుపుకొని సమిష్టిగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై అభిమానం చాటుకున్న మైస సురేష్ కుమార్

**చిత్రకారుడు గాడిపెల్లి రమేష్‌తో ఎమ్మెల్యే నాగరాజు**

**చిత్రపటం రూపొందించి అందజేత**

**వర్ధన్నపేట అక్టోబర్ 25 మీడియా టుడే**
హనుమకొండ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేతో మర్యాదపూర్వక భేటీచిత్రకారుడిని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్‌వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్. ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ఎమ్మెల్యేపై ఉన్న అభిమానంతో సురేష్ తన ఆప్తమిత్రుడు, చిత్రకారుడు గాడిపెల్లి రమేష్‌ను సంప్రదించి చిత్రపటం రూపొందించాలని కోరారు. దీంతో రమేష్ తన కళానైపుణ్యంతో చిత్రపటాన్ని రూపొందించి ఎమ్మెల్యేకు అందజేశారు. చిత్రపటాన్ని చూసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంతోషం వ్యక్తం చేసి చిత్రకారుడు రమేష్‌ను అభినందించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. అభిమానాన్ని కళారూపంలో వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిత్రపటాన్ని అందజేసిన గాడిపెల్లి రమేష్, మైస సురేష్‌లను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ



కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, నాయకులు రాకేష్ ముదిరాజ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలినో ప్రభావం తొలగిపోవాలని సకాలంలో వర్షాలు కురవాలని శ్రీపురంలో చండీ హోమం

## చండీ హోమంలో పాల్గొన్న పత్తి నర్సింలు యాదవ్



మార్కుక్ అక్టోబర్ 25మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం దామరకుంటలోని శ్రీపురంలో గుండు శీను గోపాల్ శర్మ,రామ్ గోపాల్ శర్మ,గుండు లక్ష్మణ్ పంతులు గుండు శ్యాం గోపాల్ శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం చండీ హోమం నిర్వహించారు.ఏలినో ప్రభావం రాష్ట్రంపై దేశంపై పడకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని పాడిపంటలు పశుపక్షాదులు జీవజంతువులు అందరూ బాగుండాలని ఈ హోమాన్ని నిర్వర్తించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్,వార్డు సభ్యులు రాజబోయిన రమేష్ యాదవ్, నాయకులు బాలరాజు, నేలపల్లి పరమేష్, జిట్టా బాలచంద్రం తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ ఊరు బాగుండాలని రైతులు ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని ఈ చండీ హోమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని హోమం నిర్వహించిన గుండు కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## రేషన్ కార్డుల పంపిణీలో జాప్యం ఎందుకో?

**యాచారం, అక్టోబర్ 25(మీడియా టుడే):**
అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నప్పటికీ, యాచారం మండలంలో మాత్రం కార్డుల పంపిణీ జాప్యంపై లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు మండల కేంద్రానికి చేరి నెలలు గడుస్తున్నా, అర్హులైన కుటుంబాలకు ఇంకా అందకపోవడం చర్చనీయాంశంగా మారింది.రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కార్డులు చేరాయనే విషయం తెలిసినా, చేతికి అందకపోవడంతో నిరాశ ఎదురవుతోంది. అసలు కార్డుల పంపిణీ ఎందుకు ఆలస్యమవుతోంది? పంపిణీకి ఏవైనా పరిపాలనా పరమైన అడ్డంకులు ఉన్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.రేషన్ కార్డు అనేది కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా కీలకమైన పత్రం. ఇలాంటి కార్డుల పంపిణీలో జాప్యం జరగడం వల్ల అర్హులైన కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి. మండల కేంద్రానికి చేరిన రేషన్ కార్డుల పంపిణీ ఎందుకు నిలిచిపోయిందో స్పష్టం చేయడంతో




పాటు, పెండింగ్‌లో ఉన్న కార్డులను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఈ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తాగునీటి గండం లేకుండా అపర భగీరథ ప్రయత్నం

**గోదావరిలో ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసేలా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాల ఏర్పాటు**

**నీటి నిల్వ పనుల ఆవశ్యకతను సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల**

**తక్షణమే పనులు చేపట్టాలని సీఎం ఆదేశాలు -దీపావళి నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు**

**మీడియా టుడే / సత్తుపల్లి - అక్టోబర్ 25**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నదిలో నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని దుమ్ముగూడెం ఆనకట్టపై సుమారు ఒక మీటరు ఎత్తున ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసే పనులు చేపట్టారు.గోదావరిలో నీటి నిల్వను పెంచడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాల ఏర్పాటు ద్వారా సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేయాలనే లక్ష్యంతో పనులు చేపడుతున్నారు.ఈ నీటి నిల్వ పనుల ఆవశ్యకతను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ సీఈ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద పనులు కొనసాగుతున్నాయి. పనుల పురోగతిపై మంత్రి తుమ్మల ఎప్పటికప్పుడు అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి నీటి నిల్వకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచిస్తున్నారు.దీపావళి నాటికి పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం



చర్యలు చేపట్టింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాలకు భరోసా కల్పించడం, గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవడం లక్ష్యంగా నీటి నిల్వ పనులు చేపడుతున్నారు.

# మిత్రుడి కుటుంబానికి అండగా 2004 బ్యాచ్




**భైంసా అక్టోబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**
కస్రా గ్రామానికి చెందిన మంగళ సంజు మృతిచెందిన తమ స్నేహితుడు కుటుంబానికి అండగా నిలిచేందుకు మేమున్నాం ఫౌండేషన్ ఎస్ఎస్‌సీ 2004 బ్యాచ్ సభ్యులు ముందుకొచ్చారు.స్నేహితుడి కుమార్తె భవిష్యత్తు కోసం రూ.25 వేలతో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) చేశారు.అలాగే ఆమె పేరు మీద సుకన్య సమృద్ధి యోజన ఖాతాను ప్రారంభించారు .కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు.ఫౌండేషన్ తరఫున మృతుడి కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ 2004 బ్యాచ్ అధ్యక్షుడు డాక్టర్ దత్త సింగ్, ఉపాధ్యక్షుడు ఏ. జీవన్, కార్యదర్శి సతీష్ ఎర్ర, సహాయ కార్యదర్శి సుధ్ అనిల్ పాల్గొన్నారు.సభ్యులు ఎం. సాయినాథ్, కీని బాలాజీ, లక్ష్మణ్, గోల హనుమాన్లు, సునీల్, రవీందర్, తిరుపతి సహకారం అందించారు.స్నేహితుడిని కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.స్నేహబంధానికి, మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -అక్టోబర్ 28న అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం**

**-రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**-ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఖమ్మం జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత వాతావరణ శాఖ అక్టోబర్ 25న జారీ చేసిన వాతావరణ బులెటిన్ ప్రకారం ఈ నెల 27న జిల్లాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 28న జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని పేర్కొన్నారు. అక్టోబర్ 29న కూడా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో రైతులు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**
ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఆశ్రయం పొందరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు, రైతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మేడిశెట్టి రాములు, బొంపెల్లి దేవేందర్ రావు

**పర్వతగిరి అక్టోబర్ 25 మీడియా టుడే.**



పర్వతగిరి మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పర్వతగిరి మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్ సోదరుడు ఆర్మీ కానిస్టేబుల్ రంగు రాజేష్ కూతురి శారి ఫంక్షన్ లో కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు పాల్గొని చిన్నారిని దీవించారు. కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని వారు దీవించారు. వారి వెంట కాంటెస్టెడ్ జెడ్పిటిసి జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్ రావు,మాజీ జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్ వివిధ పార్టీల నాయకులు గోనే సంపత్, రంగు కుమార్ (ఫెర్టిలైజర్) మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్ తదితరులు హాజరై చిన్నారిని దీవించారు.

# నూర్ బాషా దూదేకుల సంక్షేమ సంఘం గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

నడిగూడెం, అక్టోబర్ 25. మీడియా టుడే:



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామం నందు ఈరోజు తెలంగాణ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల సంక్షేమ సంఘం గ్రామకమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని స్టేట్ అధ్యక్షులు మరియు జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సయ్యద్ భాషా గారు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు గ్రామ కూడళ్ల గుండా ర్యాలీగా బయలుదేరి సభాప్రాంగాణనికి వెళ్లి సుమారుగా 700 గ్రామ దూదేకుల కులస్తులు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జేఏసీ ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షులు మీరా గారు, రహీం మీరా, మీరా గారు సూర్యాపేట జిల్లా నాయకులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. రహీం పాషా గారు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్. సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఆదం షరీఫ్ జానీపాషా జానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాసీం, ప్రధాన కార్యదర్శి సొందుపాషా,ఆర్గనైజింగ్ సెక్రటరీలు రహీం సైదులు సయ్యద్ మీరా, కోశాధికారి ఎస్ గాలిబ్, సహాయ కార్యదర్శులు పాషా సయ్యద్ మీరా మాదారసాహెబ్ ఖాజామయ్య

# రాకపోకలకు తొలగిన ఇబ్బంది

**నడిగూడెం, అక్టోబర్ 25. మీడియా టుడే:**



మండల కేంద్రమైన నడిగూడెం నుండి కాగిత రామచంద్రపురం వెళ్లే మార్గమధ్యంలో బ్రహ్మంగారి గుడి వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత మరమ్మతులను ఆదివారం జరిపించారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది తొలగింది. రద్దీగా ఉండే రహదారిపై పెద్ద గుంత పడడంతో ప్రమాదకరంగా తయారయింది. నిత్యం ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. తెలియని వాహన చోదకులు గుంట సమీపంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు గుంటలో గుద్దుకొని దెబ్బతింటున్నాయి. దీంతో స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

# బిఆర్ఎస్ నడిగూడెం మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సి ఓట్ల ఎన్రోల్మెంట్ కై ప్రచారం

**నడిగూడెం, అక్టోబర్ 25. మీడియా టుడే:**



మండలంలోని వల్లాపురం సిరిపురం కోడిపుంజుల గూడెం రామచంద్రపురం గ్రామాలలో ఎమ్మెల్సీ ఓట్ల ఎన్రోల్మెంట్ కై మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడమైనది మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తయిన ప్రతి ఒక్కరిని ఎన్రోల్మెంట్ చేపించాలని టిఆర్ఎస్ గ్రామ కోఆర్డినేటర్లకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతకు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిందని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య కోఆర్డినేటర్లు నూక పొంగు ఈదయ్య ఉపేందర్ రెడ్డి ఎలగొండ నాగేశ్వరరావు కొత్తపల్లి అజయ్ నాగేందర్ నారాయణరెడ్డి వెంకట్రామిరెడ్డి లింగయ్య జోగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి!

**అర్హులెవరూ అవకాశాన్ని కోల్పోవద్దు...**

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల విజ్ఞప్తి**



**మీడియా టుడే / సత్తుపల్లి - అక్టోబర్ 25**
ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కును పొందేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులు డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నంబర్ వివరాలతో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6, 2026 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని పేర్కొంటూ, గడువు ముగిసేలోపే అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును పొందాలి. ఒక్కరూ నిర్లక్ష్యం వల్ల అవకాశాన్ని కోల్పోవద్దు అని ఎమ్మెల్యే దంపతులు విజ్ఞప్తి చేశారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కీర్తి రెడ్డి



**భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే అక్టోబర్ 25**
టేకుమట్ల మండలంలోని పి ఆర్ ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎలుకాటి ఉమాదేవి--ప్రవీణ్ దంపతుల కుమార్తె ప్రశాంతి సారీ ఫంక్షన్‌కు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై చిన్నారి ప్రశాంతిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి భవిష్యత్తు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్, బండారి సమ్మయ్య, సుబ్బక్కపల్లి సర్పంచ్ బొడ్డు రాజేందర్, బీజేవైఎం జిల్లా నాయకుడు పంజాల కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, బట్టల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజ స్వామి ఆలయంలో
# బిఆర్ఎస్ నాయకుల శ్రమదానం

**మార్కుక్ అక్టోబర్ 25మీడియా టూ డే**



మార్కుక్ మండలం వరదరాజుపూర్ లోని వరదరాజ స్వామి ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరదరాజుపూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, నాయకులు రమేష్, బాలమణి, సాయి, హిమవంతు, విఘ్నేష్, అమరేందర్, రాములు, యాదగిరి, విక్కి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు కళా అమోఘం

**ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**

**కుంచెతో భక్తిని చాటుతూ చిత్రాలతో చరిత్రను పలికిస్తూ**

**మూడు దశాబ్దాల కళాసేవకు ఘన సన్మానం**

**గజ్వేల్ అక్టోబర్ 25మీడియా టూ డే**



అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు భక్తుడు రామకోటి రామరాజు తన కుంచెతో భక్తి, దేశభక్తి, భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ మూడు దశాబ్దాలుగా విశేష కళాసేవ అందిస్తున్నారు. దేవతామూర్తుల చిత్రాలతో పాటు పండుగలు, పర్వదినాలు స్వాతంత్ర్య సమరయోధులు జాతీయ నాయకుల చిత్రాలను రూపొందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించ ుకున్నారు. ఆదివారం రామకోటి రామరాజును ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన రామకోటి రామరాజు కళ అమోఘం అని ప్రశంసించారు. తన కళాప్రతిభతో ప్రజల్లో భక్తిభావాన్ని దేశభక్తిని పెంపొందిస్తూ మూడు దశాబ్దాలుగా కళాసేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి రంగులోనూ ఒక సందేశాన్ని పలికిస్తూ ఆయన కొనసాగిస్తున్న కళాప్రస్థానం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు పాల్గొన్నారు.

# నల్లమల ప్రాంతంలోని టైగర్ రిజర్వు ప్రాంతంలో పర్యాటకులకు కనువిందు చేసిన బెంగాల్ టైగర్

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 25):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఆదివారం సఫారీ వాహనంలో ప్రయాణిస్తున్న పర్యాట కులకు బెంగాల్ టైగర్ ప్రత్యక్షమైంది పచ్చని అడవిలో రోడ్డు వెంట సవారీ వాహనంలో ప్రయాణిస్తున్న పర్యాటకులకు పొదల మధ్యన సంచరిస్తూ బెంగాల్ టైగర్ కనిపించడంతో పర్యాటకులు బెంగాల్ టైగర్ ను చూసి ఆనందించారు. పర్యాటకులు బెంగాల్ టైగర్ ను చూసి తమ చరవాణిలో బంధించారు. నల్లమల్ల అడవి ప్రాంతంలో పులుల సంరక్షణతో అడవిలో వన్యప్రాణుల సంచారం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

# 94 వ అలయ్ బలయ్ కార్యక్రమం

**దసరా సమ్మేళనంకు ఆహ్వానం**

**భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్..**



**భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 25**

ప్రతి సంవత్సరం దసరా తర్వాత వచ్చే మొదటి ఆదివారం హైదరాబాద్ ముదిరాజ్ భవన్ లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో 94వ అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ను ఆహ్వానించడం జరిగిందని ఈ కార్యక్రమం లో పాల్గొని దసరా మహోత్సవ కార్యక్రమం విజో?యోత్సవ సభ లో పాల్గొన్నారు

# తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ సత్యం శ్రీరంగం ఏకగ్రీవ ఎన్నిక.

**కూకట్ పల్లి, అక్టోబర్ 25.(మీడియా టుడే ప్రతినిధి)**



తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ సత్యం శ్రీరంగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని 26 జిల్లాల ప్రతినిధుల మద్దతుతో ఆయన ఈ పదవికి ఎన్నికయ్యారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చిత్ర షనాయి, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతినిధులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యువ క్రీడాకారుల్లో ప్రతిభను ప్రోత్సహించడం, త్రోబాల్ క్రీడను మరింత బలోపేతం చేయడం, జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురావడం తన లక్ష్యమని పేర్కొన్నారు. యువ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ త్రోబాల్ క్రీడను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కూచంపల్లిలో కుల వివక్షతపై పోలీసులకు ఫిర్యాదు

**సోన్ అక్టోబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



నిర్మల్ జిల్లా సోన్ మండలం కూచంపల్లి గ్రామంలో కుల వివక్షత, అంటరానితనం పేరుతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆరోపిస్తున్న 40 ఎస్సీ మాల, మాదిగ కుటుంబాలకు నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ తో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు అండగా నిలిచారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తూ సోన్ మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు. కులం పేరుతో దూషిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 10:30 గంటలకు సోన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై, సీఐలను కలిసి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూచంపల్లి గ్రామస్తులతో పాటు సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. జై భీమ్!

# పాలకులుపాలనాదికారులు భూభారతిలో రైతులహక్కులను కాపాడండి

**దళిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎం.పి రవి మాదిగ**



**భూపాలపల్లి /మీడియా టుడే అక్టోబర్ 25**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోనికి రాగానే రైతులభూములకు పట్టాలు ఇవ్వాలనే ఉద్దేశంతో భుభారతి చట్టాన్ని అమలు లోనికి తెచ్చారు ప్రజలు రైతులు తమ భూములకు పట్టాలు వస్తాయని సంతోష పడ్డారు వాటి ద్వారా తమ అవసరాలు తీర్చుకొని అభివృద్ధి చెందాలి అని కలలు కన్నారు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతుల ఆశలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగామారాయి భూపాల పల్లి జిల్లా పాలనాధికారి నిజాయితీ పరుడు అయినప్పటికీ అదనపు పాలనాధికారుల దురాశ కారణంగా జి ఓ లు నిబంధనల పేరుతో రైతులకు చుక్కలు చూపిస్తున్నారు సంవత్సరాలు గడిచినా ఒక్క రైతుకు కూడా నిజాయితీగా పట్టా పాస్ బుక్ ఇవ్వలేక పోయారుభూపాల పల్లి జిల్లా లో అదనపు పాలనాధికారులు అతని క్రింద పని చేస్తున్న హరి హర బుక్క రాయలు అనే సామంత రాజులు అవినీతి కేసు లో సస్పెండ్ అయి జీతం లేకుండా పని చేస్తున్నారు వీరు రైతులకు శాపంగా మారారు(జీతం లేని అధికారులను ఆ సీటు నుండి తొలగించాలి ) మండల స్థాయి అధికారులు రిపోర్ట్ పంపినప్పటికి రక రకాల కొర్రీలతో ఫైళ్ళను వెనక్కి పంపి ముడుపులు ముట్టనిదే క్లియర్ చేయడం. లేదు రైతులు తమ భూములకు పట్టాలు వస్తే తమ ఇంటిలో ఎదిగిన ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయవచ్చు పిల్లలను ఉన్నత చదువులు చదివించు కోవచ్చు అని ఎన్నో ఆశలతో ఆఫీస్ చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా అదనపు పాలనాధికారులకు పని చేసి పెట్టాలనే కనీస కనికరం లేకుండా పోయింది ఒక సమా వేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారిని వందల మందిలో నిలబెట్టి చివాట్లు పెట్టీ మందలించినప్పటికి .ఆ తిట్లు బూడిదలో పోసిన మాటలు గానే మిగిలి పోయాయి జిల్లా పాలనాధికారి.మంచి తనం అవినీతి పరులకు లోకువగా మారింది అవినీతి శాఖ అధికారులు ఒక ప్రక్క రైడ్స్ చేస్తున్నా మార్పు రావడం లేదు అని దళిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి రవి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు రేగొండ చిట్యాల మొగుళ్ళపల్లి గణపురం మండలాల రైతులు తమ పరిస్థితిని బాధను ఆవేదనను ఎం.పిరవి మాదిగ కి తెలిపారు మరో పక్క కొత్త బుచ్చగానికి పొద్దెరుగదు అన్నట్లు కొత్తగా ఉద్యోగంలో చేరిన అధికారి రూల్స్ నిబంధనల పేరుతో క్రింది స్థాయి అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు అతని వద్దకు ఫైల్ పంపాలంటేనే సెక్షన్ అధికారులకు పాయింట్లు తడుస్తున్నాయి రోజు మీటింగ్ పెట్టీ నిబంధనల ప్రకారం ఉంటేనే ఫైల్స్ పంపండి అని ఒత్తిడి చేయడం తో సిబ్బంది నెలలు గడిచినా ఫైల్స్ వారి దగ్గరకు పంపడం లేదు పంపినా నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఆ దళిత బహుజన అధికారులకు సస్పెన్షన్ మేమో వార్నింగ్ లాంటివి ఇస్తూ హడలెత్తిస్తున్నారు ప్రజలకు రైతన్నలకు సేవ చేయడం అధికారులు బాధ్యత గా స్వీకరించాలి అన్న దాత సుఖీభవ అనాలి ఎదిగిన ఆడపిల్లలు గుండెలపై భారంగా ఉన్నారు అనే సంగతి ఆ కొత్తగా వచ్చిన అధికారికి తెలియక పోవడం బాధాకరం తర తరాలుగా రైతులు సేద్యం చేస్తున్న భూములకు కూడా పట్టాలు రాక రైతులు ఎన్నో రకాలుగా గోస పడుచున్నారు ప్రభుత్వం రెవెన్యూ మంత్రి ఎన్నో భూములకు పట్టాలిచ్చాం అని వేదికలపై సగర్వంగాప్రకటనలు చేస్తున్నారు కానీ భూపాల పల్లిజిల్లా రైతుల గోస వారికి పట్టడం లేదు. మంత్రి మీటింగ్లు పెట్టీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఇక్కడ చెవిటి వాడి ముందు శంఖం ఊది నట్లు గా ఉన్నదని రైతుల గోసను పాలకులు రెవెన్యూ మంత్రి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు చొరవ తీసుకుని పాలనాధికారులు రైతుల గోస ను పట్టించు కొని సకాలం లో అధికారులు పనులుచేసే విధంగా అదేశాలివ్వాలని దళిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి రవి మాదిగ కోరారు

# సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనే గ్రామీణ వైద్యులకు సంపూర్ణ భద్రత

**-గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలి**

**-ప్రాథమిక వైద్యం చేసుకునే విధంగా చట్టబద్ధత కల్పించాలి --ఆర్ఎంపీలపై అధికారుల దాడులను ఆపాలి**

**ప్రభుత్వం అనుమతి ఇవ్వకుంటే ఉద్యమం - చేస్తాం**

**-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘాన్ని స్థాపించడం జరిగిందని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనే ఆర్ఎంపీలకు సంపూర్ణ భద్రత ఉంటుందని ప్రతి ఒక్క ఆర్ఎంపీ స్వేచ్ఛగా గ్రామాల్లో ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ముదిగొండ మండల పరిధిలోని వనంవారి కిష్టాపురంలో ముదిగొండ మండల ఏడవ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ కొరకు బడ్జెట్ విడుదల చేసి కొంతమందికి జిల్లాల వారీగా శిక్షణ ఇచ్చారని ఇంతలోనే రాజశేఖర్ రెడ్డి అకాల మరణం జరిగి శిక్షణ మధ్యలోనే ఆగిపోయింది అన్నారు. నాటినుండి నేటి వరకు ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గ్రామీణ వైద్యుల శిక్షణ పూర్తిచేసి సర్టిఫికెట్లు అందజేయకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపీలకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ పథకాలలో గ్రామీణ వైద్యులను భాగస్వాములను చేస్తే మారుమూల పల్లె ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందుతుందన్నారు.

**ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి**

గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని నిబంధనలు అతిక్రమించి ఎలాంటి సీరియస్ కేసులు చేయవద్దని జిల్లా అధ్యక్షులు పిట్టల సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో ప్రాథమిక వైద్యం అందించి తక్షణం సంబంధిత క్వాలిఫైడ్ డాక్టర్ల వద్దకు




పంపించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్నన లలు పొందాలన్నారు. సమావేశానంతరం పలువురు మండల అధ్యక్షులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నెమలికొండ మణికుమార్,నారపోగు సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద భాస్కర్, వట్టికూటి ఉపేందర్, ముదిగొండ మండల అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల నరసింహారావు,కాంచాని శ్రీనివాస యాదవ్, నాయకులు పి అప్పారావు, వెంకట నరసయ్య,వర్ధన్ రాజు,పి మోహనరావు, నాగేశ్వరరావు,పి రాజశేఖర్, వెంకటేశ్వం రావు,షేక్ సొందు సాహెబ్,ఎండి ఖలీల్,నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# SIR ఫామ్ 6 లో 2002 నుండి దేశ ప్రజల చరిత్ర

**2002 నుండి దేశ రాజకీయ నాయకుల చరిత్ర**

**రావుల శ్రీనివాస్ ఖమ్మం**
**మీడియా టుడే అక్టోబర్ 24:**



2002 గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ అధికారంలో గోద్రా స్టేషన్ సబర్మతి రైలుబోగికి నిప్పంటించిన దుండగులు.! ?తదనంతరం జరిగిన అల్లర్లలో 3000 మంది ఊచ కోత. ఈమారణ కాండలో నాయకుల పాత్ర పై నానావతి, మెహతా కమిషన్ నామమాత్రపు విచారణతో ముగించారు.! బిల్కిస్ భానొ సాహసోపేతమైన మహిళ 5 నెలల గర్భిణి బిల్కిస్ కుటుంబంపై అల్లరి మతమూకలు ఆమె 3 ఏళ్ల కూతురు సహా కుటుంబానికి చెందిన 7 గురిని హత్య చేసి, ఆమెను సామూహిక అత్యాచారానికి ఒడిగట్టింది. బాధితురాలు ధైర్యంగా కోర్టుని ఆశ్రయించడంతో సిబిఐ కోర్టు ఉన్మాదులకు జీవిత ఖైదీ విధించగా2022 ఆగస్టు 15న విడుదల చేయించి సన్మానించింది ఎవరు..?కాంగ్రెస్ ఎంపీ జాఫ్రి సజీవ దహనం:2002 దమణకాండకు భయపడి మాజీ ఎంపీ ఇంటిలో తలదాచుకున్న 80 మంది సాధారణ పౌరులతో సహా ఎంపీ ని సజీవ దహనం కేసులో..SIT విచారణ ద్వారా క్లీన్ చిట్ ..!! దోషులేవరు..? ప్రజా సందేహం..దీజీూ మంత్రి హరెన్ పాండ్యా హత్య గుజరాత్ మాజీ హోం మంత్రి, మోడీ ప్రభుత్వంలో రెవెన్యూ మంత్రి. 2002 అల్లర్లలో గుజరాత్ ఉన్మాద గుండాలను పోలీసులు కట్టడి చేయవద్దని నరేంద్ర మోడీ ఆదేశించారనే ఆరోపణలు చేసి మంత్రి పదవికి రాజీనామా. తరువాత దారుణంగా హత్య కావించబడ్డాడు. హత్య వెనక ఎవరు..? ప్రజా సందేహం..సోహ్రా బుద్దిన్, తులసిరాం ప్రజాపతి ఎన్ కౌంటర్ (హత్య).. మాజీ మంత్రి హరేన్ పాండ్యా హత్యలో కీలక ఆధారాలైన సోహ్రాహ్ బుద్దిన్, కౌసర్, తులసిరాం (2005) హత్య. జదీ× విచారణలో ఇది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రణాళికా బద్ధమైన ఎన్ కౌంటర్ జదీ× అప్పటి హోంమంత్రి అమిత్ షా, ఖూూ అధికారులు డిజి వంజసర, రాజ్ కుమార్ పాండియన్, అభయ్ సహా మొత్తం 38 మందిని నిందితులుగా చేర్చారు. శిక్షలేవి..? ప్రజా సందేహం..??ఖూూ సంజీవ్ భట్ నేరం ఏమిటి.. హరేన్ పాండ్యా హత్యకు సంబంధించి ఆధారాలను నాశనం చేయాలని ప్రభుత్వ ఒత్తిడి, 2002 మారణహోమం మోడీ ప్రేరణతో జరిగాయని సుప్రీంకోర్టు మరియు కేంద్ర విచారణ కమిషన్ ముందు అఫిడవిట్లు సమర్పించిన ఇంటిలిజెన్స్ బ్యూరో సంజీవ్ భట్ ను20 ఏళ్ళ క్రితం జరిగిన కేసు పై ఇప్పుడు జీవిత ఖైదు చేయబడ్డాడు. దీని వెనక ఎవరు? ప్రజా సందేహం??ఐఏఎస్ ప్రదీప్ శర్మ నేరం ఏంటో..!! ఆర్కిటెక్ట్ మాన్సీ సోని పై వేధింపులు, కదలికలపై రహస్య నిఘా, ఫోన్ టాపింగ్ చేయడం అధికార దుర్వినియోగం అని ప్రతిపక్షాలు, ఐఏఎస్ ప్రదీప్ శర్మ ఆరోపణ, 2013 లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఫలితంగా ప్రదీప్ శర్మ జైలు జీవితం గడుపుతున్నారు. ఎవరి హస్తం ఎంత? ప్రజా సందేహం?లి ప్రశ్న నిర్బంధంలో ఉంది..!! సాయి బాబా భారతీయ పండితుడు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, 80% అంగవైకల్యంతో వీల్ చైర్ కె పరిమితం అయినా దేశద్రోహం చట్టం కింద జైలు నిర్బంధం.ప్రొఫెసర్ వరవరరావు రచయిత, మానవ హక్కుల పరిరక్షకుడు, వృద్ధుడు జైలు నిర్బంధం.సుధా భరద్వాజ్ ఐఐటి కాన్పూర్, ఢిల్లీ యూనివర్సిటీ ఫ్యాకల్టీ, ఆదివాసి భూహక్కుల కోసం ప్రసిద్ధ లాయరుగా సేవలందిస్తున్నందుకు బహుమతిగా జైలు నిర్బంధం, స్టాన్ స్వామి లాంటి ఎందరో మేధావులను, ప్రశ్నించే గొంతులను నిర్బంధించింది ఎవరు..!?దేశంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం..!! వివిధ కేసుల్లో ప్రభుత్వ అనుకూల తీర్పు చెప్పిన జస్టిసులకు పదవులు!రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రాంతీయ పార్టీల వీూ, మీూూ లను ఐటీ, ఈడి, సిబిఐ దాడులతో లొంగదీసుకుంటూ రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, మీడియా వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తున్నది ఎవరు? ప్రజా సందేహం..??హా×= ప్రక్రియలో ఫామ్లో 6 లో 2002 నుండి ప్రజల అమ్మ, అమ్మమ్మ చరిత్ర అడుగుతున్న నాయకులు, మీపై ఉన్న ఆరోపణలు, ప్రజా సందేహాలు ఫామ్ 6 లో లాగా నిరూపించుకుంటారా..?దాచిన దాగని సత్యాలు ఇవి...వెయ్యి ఏనుగులను తిన్న రాభందు ఒక్క పెను తుఫానుకు నేలకొరిగినట్లుభారత బావి పౌరులు, విద్యార్థి లోకం +జుచీ ్ర అడిగే ప్రశ్నలకు, నిరసనలకు కూడా గజగజ వనికి పోతూ రాజ్యాంగ వ్యతిరేకంగా అత్యంత క్రూరంగా హింసిస్తూ నిర్బంధిస్తుంది.!పౌర సమాజం సత్యశోధన చేయాలి.!ప్రభుత్వం పై నిరసన తెలియజేయడానికి అనుమతి అవసరమా..? ఇస్తుందా..ఇది విదేశీ కుట్ర, విదేశీ నిధులు, జాతీయత ఈ పేర్లన్నీ మన నాయకులు ఆడే నాటకం...=ూూ, బిజెపి, తదితర పార్టీలకు వేల కోట్ల నిధులు ఎక్కడిది వివరాలు బయటపెట్టే దమ్ముందా ఈ నాయకులకు..?ఈ దేశం మాది, మేం హిందువులం, మా సోదరులు అన్ని మతాల్లో ఉన్నారు, మాది లౌకిక దేశం. మీకు ప్రత్యేక హిందూ దేశం కావాలంటే, మీరు దేశం విడిచి వెళ్ళండి... అణచివేతకు తలవంచడం ఈ నేలపై పుట్టిన వారి రక్తంలో లేదు..!!ఈ నేల అన్యాయం ముందు లొంగిపోవడాన్ని నేర్పించదు..!! అన్యాయం జరుగుతున్నప్పుడు పోరాటమే ఏకైక మార్గం..!!ఈ దేశ మట్టి అన్యాయంపై ఎదురుదాడి చేయడాన్నే నేర్పిస్తుంది!!ఈ గొంతులు ఆగిపోవు... అన్యాయంపై పోరాటం ఆగదు..ప్రశ్నమీ ధమనుల..ధైర్యం మీ సిరలు.. స్వతంత్ర యువతను

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన మాల విద్యార్థులకు ఘన సన్మానం

**మాల ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ (ఎం.ఈ.టి.ఏ)**

**తొర్రూర్,అక్టోబర్ 25 (మీడియా టుడే)**

మాల సామాజిక వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థులు సంద్ర నితిన్,తండ్రి బాలయ్య,పత్తేపురం, గార వీణకుమారి తండ్రి యాకయ్య నెల్లికుదురు, గొడిశాల సోని తండ్రి నాగేష్ పెద్దముప్పారం లు ఎంబిబిఎస్ లో సీటు సాధించిన సందర్భంగా తొర్రూర్ డివిజన్ పరిధిలోని మాల ఎంప్లాయిస్ అండ్ టీచర్స్




అసోసియేషన్ (ఎం.ఈ.టి.ఏ)వారు విద్యార్థులను ఘనంగా సన్మానించి, ఒక్కొక్క విద్యార్థికి ఎనిమిది వేల రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.టి.ఏ అధ్యక్షులు బూర్గుల రవి మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత పవిత్రమైన వృత్తి వైద్య వృత్తి అని, ఆ వైద్య వృత్తికి తగిన న్యాయం చేస్తూ సామాజిక సేవ చేయాలని, అదే విధంగా సమాజంలో విద్య మాత్రమే అత్యంత గౌరవాన్ని అందించగల ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గార యాకన్న, గొడిశాల నాగేష్- సుజాత మరియు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యనమల యాకయ్య, కోశాధికారి బూర్గుల యాకమధు, సభ్యులు సంద్ర రాములు, బేతమల్ల కృష్ణమూర్తి, యాకయ్య, అక్కేపల్లి కుమార్, గొడిశాల నాగేష్, రఘు, యనమాల సుధాకర్, నాగుల అనిల్, బూర్గుల మహేందర్ మరియు ఎస్బిఐ పెద్దవంగర శాఖ బ్రాంచ్ మేనేజర్ నిమ్మ భార్గవ్ పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కరెంటు, రైతు బీమా, రైతుబంధు లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

**నారాయణఖేడ్, అక్టోబర్ 25**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని, రైతులకు సరైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు రైతు బీమా, రైతుబంధు వంటి పథకాల అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విమర్శించారు .మనూర్ మండలం మైకోడ్ గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతుబంధు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు పటేల్, సర్పంచ్ కృష్ణ,



మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ సంజీవులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్ శెట్, నాయకులు బసుగోండ, గోపాల్ రెడ్డి, విశ్వనాథరావు, ఇస్మాయిల్, శ్రీకాంత్, జైపాల్, రామ్ రెడ్డి, అజీమియా, కుదుస్ తదితరులు పాల్గొన్నారు.

# పాటల ప్రయాణంలో రాజేందర్ మరింత ఉన్నతికి ఎదగాలి

## కళాకారులతోనే సమాజ చైతన్యం

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల మీడియట్ టుడే- అక్టోబర్ 25

జగిత్యాల : కవులు, కళాకారుల ద్వారానే సమాజ చైతన్యం సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పట్టణం లోని స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన ప్రముఖ జానపద గాయకుడు పలిగిరి రాజేందర్ తను కళారంగంలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పలిగిరి పాతికెళ్ళ కళా ప్రస్థానం పేరుతో కార్యక్రమం నిర్వహించగా వందల మంది కళాకారులూ, కళాభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఒక కళాకారుని ప్రస్థానంలో ఇంతమంది కళాకారుల అభిమానం సంపాదించుకోవడం, కళాకారులూ అందరు ఒక్క తాటిపైకి వచ్చి రాజేందర్ ను ఆశీర్వదించడం అభినందనీయం అన్నారు. కళాకారుల అట పాట ప్రజాప్రతినిధుల గెలుపులో సైతం ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. తెలంగాణ ఉద్యమం, సామాజిక ఉద్యమం, సామజిక చైతన్యం లో కళాకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. రాజేందర్ తో గత పదిహేనేళ్లుగా తనతో అనుబంధం ఉందని అయన ప్రతిభతోనే ఈ స్థాయికి ఎదగడం, దానివెనుక అయన కృషి , ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డ అయన పట్టుదల అభినందనీయం అన్నారు. భవిష్యత్ లో పలిగిరి రాజేందర్ మరిన్ని విజయాలు సాధించాలని, మరింత ఉన్నతి, పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. సమాజంలో కళాకారుల పాత్ర అనిర్వచనీయం అని, మన సంస్కృతి, సంప్రదాయాలని, అంతరించిపోతున్నా కళలను భావి తరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు మరిన్ని జరగలిసిన అవసరం ఉందన్నారు. డిసీసీ అధ్యక్షులు గజేంగి నందయ్యా మాట్లాడుతూ పలిగిరి రాజేందర్ కళా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ రాజేందర్ తన శిష్యుడు అని, అయన ఇంత ఉన్నతికి ఎదిగి, ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించుకోవడ అభినందనీయమని అన్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన పలిగిరి రాజేందర్ మా ధర్మపురి నియోజకవర్గం, మండలం కు చెందిన వ్యక్తి కావడం మాకు గర్వకారణం అన్నారు. తన కళా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించి, మరింతగా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడువాలా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కవులు, కళాకారులను ప్రోత్సహిస్తూదని గుర్తు చేశారు. జగిత్యాల జిల్లా జానపదం దేశ విదేశాల్లో సైతం మారుమ్రోగడం జగిత్యాల జిల్లాకే గర్వకారణం అన్నారు. ప్రముఖ గాయకుడు పలిగిరి రాజేందర్ తన కళా ప్రస్థానంలో 25 ఏళు ళ్ళ పూర్తి చేసుకోవడం సాధారనా విషయం కాదన్నారు. ఆ కళమ్మ తల్లీ ఆశీస్సులతో కళారంగంలో పలిగిరి రాజేందర్ మరింత ఎదగాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పలిగిరి రాజేందర్ ను పలువురు కళాకారులూ, కళాభిమానులు, సినీ, జానపద కళాకారులూ, రాజేందర్ గురువులు, పుర ప్రముఖులు తదితరులు శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి, మెమొంటో లతో అభినందనలు తెలిపి ఆశీర్వాదాలు అందజేశారు. భవిష్యత్ లో తన కళా ప్రస్థానం మరింతగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కమిటీ సభ్యులు బోగే అశోక్,(తొలిపొద్దు)కండ్లే అంజి,గుంపుల రమేష్, కూనమల్ల సుమన్, భూక్యా గంగాధర్ నాయక్, నలువల రాము, అమ్మ మధు, చరణ్, అలుగునూరి ప్రదీప్ కుమార్, భోధనపు నటరాజ్, సీనియర్ గాయకులు రచయితలు, కలకారులు ఎస్వి మల్లిక్ తేజ,గడ్డం రమేష్, ఓరుగంటి శేఖర్, అభి, పిఎల్ రెడ్డి, ఇస్లావత్ కమల్ మహిపాల్, సతీష్, సురేష్ నాయక్, మామిడి మౌనిక, దీకొండ శిరీష, స్వరాజ్, సందీప్ రావు తదితరులున్నారు.00

# కరీంనగర్‌లో విజయవంతంగా ముగిసిన లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 25 :**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా పరిధిలో కరీం నగర్‌లోని మంకమ్మతోట, పారా మిత హైస్కూల్‌లో నిర్వహి ంచిన రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది .విద్యార్థుల సామాజిక, భావోద్వేగ వికాసాన్ని పెంపొంది ంచడంతో పాటు, వారిలో ఆత్మవి శ్వాసం, స్వీయ నియంత్రణ, సత్సంబంధాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సానుకూల ప్రవర్తన వంటి లక్షణాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ మోర భద్రేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. చిదుర సురేష్ , సెంటెనియల్ చార్టర్ డిస్ట్రిక్ట్ గవర్నర్, జాతీయ శిక్షకురాలు కొండపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు. పోతాని ప్రవీణ్ కుమార్ శిక్షణా కార్యక్రమ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో ఉపాధ్యాయులు పరస్పర చర్చలు, బృంద కార్యకలాపాలు, అనుభవపూర్వక అభ్యాస పద్ధతులు, సమూహ ప్రదర్శనల్లో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు అవసరమైన జీవిత నైపుణ్యాలను నేర్పించడం, తరగతి గదిలో ఆహ్లాదకరమైన, సహాయకరమైన వాతావరణాన్ని సృష్టించడం వంటి అంశాలపై శిక్షణ అందించారు. శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో లయన్స్ క్వెస్ట్ బోధనా విధానాలను అమలు చేయడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని, ఆచరణాత్మక నైపుణ్యాలను పొందారు. భావోద్వేగ సమతుల్యత, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు మైదం శివకాంత్ , బట్టు వినోద్ , మెతుకు కె. చైతన్య , సింగమరాజు, కోల అన్న రెడ్డి నాయకత్వం మరియు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. క్లబ్ సభ్యుల సహకారం, పారామిత హైస్కూల్ యాజమాన్యం అందించిన మద్దతు కార్యక్రమ విజయానికి తోడ్పడ్డాయి. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ముఖ్య అతిథులు, ఇతర ప్రముఖులు, జాతీయ శిక్షకురాలు, శిక్షకులు, పాల్గొన్న ఉపాధ్యాయులు, లయన్స్ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.విద్యాభివృద్ధికి, సమాజ సేవకు కట్టుబడి ఉన్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, ఉపాధ్యాయులను శక్తివంతం చేయడం ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తుందని, లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయులకు స్ఫూర్తి, విద్యార్థులకు ప్రేరణ, భావి తరాలకు బంగారు భవిష్యత్తు! అని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

# భైంసా బుద్ధ విహార్‌లో బుద్ధ వందన

**భైంసా అక్టోబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని నర్సింహ నగర్ బుద్ధ విహార్‌లో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమం నిర్వహించారు. బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో బౌద్ధ సంప్రదాయాల ప్రకారం బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు భక్తిశ్రద్ధలతో బుద్ధ వందనలు చేశారు. ఈ సందర్భంగా బుద్ధుని బోధనలను స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు. బుద్ధ విహార్‌కు వచ్చిన బౌద్ధ ప్రజలకు భైంసా పట్టణంలోని శాస్త్రి నగర్‌కు చెందిన వాగ్మారే దశరథ్, సాగర్ బాయ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బౌద్ధ ప్రజలకు భోజనం వడ్డించారు. బుద్ధ వందనతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంపై బౌద్ధ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో బౌద్ధ ప్రజలు పాల్గొని బుద్ధుని మార్గాన్ని స్మరించుకున్నారు.

# శ్రీనివాసపురం అభివృద్ధికి నూతన కార్యవర్గం సంకల్పం

**- నియోజకవర్గంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం**

**- కాలనీవాసుల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం.. అధ్యక్షుడు గాదె సత్యనారాయణ**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25**

వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. సంఘం చైర్మన్ కంది అగిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గాదె సత్యనారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో శ్రీనివాసపురం కాలనీని నియోజకవర్గంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు.గతంలో సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమయంలో మంచినీరు, విద్యుత్, మురుగునీటి కాలువలు, పారిశుద్ధ్య సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. గత 25 ఏళ్లుగా కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న కాలనీవాసులు తనకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. నూతన కార్యవర్గ సభ్యుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతన కార్యవర్గం: అధ్యక్షుడిగా గాదె సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఆల ముత్యంరెడ్డి, జేరిపోతుల కృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ఓ.ఎన్. మూర్తి, కోశాధికారిగా పి. శ్యామేశ్వర్ రావు, నిర్వహణ కార్యదర్శులుగా డి. సంతోష్, ఎం. నవీన్, జె. రాజారాం, సంయుక్త కార్యదర్శులుగా కొరిచెర్ల రాజేశ్వర్ రావు, కందుకూరి నాగరాజు, బి. శ్రీధర్ రెడ్డి, కన్వీనర్‌గా కె. వినయ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా నాంచారయ్య ఎన్నికయ్యారు.



సలహాదారులుగా ఆర్. కేశవరావు, గాలి శ్రీనివాస్ రావు, కనగిరి ఎస్.ఎన్. ప్రసాద్, పి.వి. సుబ్బారావు ఉన్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎం. మల్లయ్య గౌడ్, కె. శశిధర్ శిల్పి, కాపర్తి శివలింగం, పెరికేటి సుధాకర్చారి, కె. రామరత్నం, పబ్బ నాగభూషణం, ఇ. శ్రీనివాస్ గౌడ్, సీహెచ్. లక్ష్మణ్, వి. శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్, ఎ. జలంధర్ రెడ్డి, ఎన్. ధీరజ్ ఎంపికయ్యారు. మహిళా కార్యవర్గ సభ్యులుగా సి. బాలత్రిపుర సుందరి, కె. అరుణ, ఎల్. శ్రావణి, కె. కీర్తన, వి. శారద, వి. గోమతి ఎన్నికయ్యారు.

# అనాథలైన పిల్లలకు యువతరం యూత్ చేయూత

**- ఆర్థిక ఇబ్బందుల్లో అనసూయ కుటుంబం - 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ**

**- అనారోగ్యంతో కుమారుడు.. చికిత్సకు ఆర్థిక సాయం అవసరం**

**- బాధిత కుటుంబానికి దాతలు చేయూతనివ్వాలి**

**గజ్వేల్ అక్టోబర్ 25 మీడియా టూ డే**

తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పిల్లలకు పల్లెపహాడ్ యువతరం యూత్ నాయకులు అండగా నిలిచారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్‌కు చెందిన గూడూరి అనసూయ (40) అనారోగ్యంతో మృతి చెందడంతో,యువతరం యూత్ నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా యువతరం యూత్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ యాదవ్ మాట్లాడుతూ అనసూయ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు.ఆమె భర్త గూడూరి శ్రీనివాస్ సుమారు 15 ఏళ్ల క్రితమే మృతి చెందారని, వారికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భూమి, ఇల్లు కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం రెండు పడక గదుల ఇల్లు కేటాయించిందని, ఆర్థిక ఇబ్బందులతో పాటు కుమారుడి అనారోగ్యానికి చికిత్స ఖర్చుల కోసం ఇంటి స్థలంలో కొంత భాగాన్ని విక్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తల్లి కూడా మృతి చెందడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడి చికిత్సకు ఆర్థిక సాయం అవసరమని తెలిపారు. దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజు, యువతరం యూత్ గౌరవ అధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి నాగరాజు,క్యాషియర్ శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహిపాల్, ప్రవీణ్,బాబు, శేఖర్,దుర్గాప్రసాద్,నర్సింలు, శేఖర్,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్,వేణు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ -ములుగు జిల్లా**



**ఏటూరునాగారం, అక్టోబరు 25(మీడియా టుడే)**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ(ఆర్టీఏ) డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ఆదివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ గిరిజన భవన్లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులను ఆయన కలిసి మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ నవంబరు 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకుని ఓటరుగా నమోదు కావాలని వివరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. పోలీసు ఉద్యోగాల కోసం కష్టపడి శిక్షణ పొందుతున్న అభ్యర్థుల్లో ఇప్పటివరకు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ములుగు ఆర్డీవోతో మాట్లాడి, తన సొంత ఖర్చులతో పది మంది అభ్యర్థులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూనే, రాష్ట్ర మంత్రి సీతక్కతో ఫోన్లో అభ్యర్థులతో మాట్లాడించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, అభ్యర్థుల శిక్షణకు సంబంధించిన పలు అంశాలపై మంత్రి సీతక్క అభ్యర్థులకు దిశానిర్దేశం చేసి అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని నమ్మి విద్య కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు ఉప్పుల ఉప్పయ్య

**సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

**మోతే అక్టోబర్ 25 (మీడియా టుడే-:)**

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని బలంగా విశ్వసించి, పేద విద్యార్థులకు విద్య అందించేందుకు నిరంతరం కృషి చేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు ఉప్పుల ఉప్పయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సీపీఎం నాయకులు, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఉప్పుల ఉప్పయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మోతె మండలం సిరికొండ గ్రామంలో ఆయన మృతదేహాన్ని సందర్శించిన మట్టిపల్లి సైదులు, ఎర్రజెండాను కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో నిర్వహించిన సంతాప సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఉప్పుల ఉప్పయ్య అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అందాలని, ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన నిరంతరం తపించేవారని తెలిపారు. అనేకమంది విద్యార్థులకు చదువు చెప్పి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని, ఆయన కృషి, ప్రోత్సాహం వల్ల పలువురు విద్యార్థులు నవోదయ పాఠశాలలు, గురుకులాల్లో ఉద్యోగాలు సాధించారని గుర్తుచేశారు. ఎంతోమంది జీవితాల్లో విద్య ద్వారా వెలుగులు నింపిన వ్యక్తి ఉప్పయ్య అని అన్నారు.డీవైఎఫ్ఐ మోతెమండలఅధ్యక్షుడిగా, కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా ఉప్పయ్య బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరంప్రజాఉద్యమాలునిర్వహించారనిపేర్కొన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి మనిషికి విద్య, వైద్యం, ఉపాధి అందాలని పోరాటాలు చేసిన ప్రజా ఉద్యమ నాయకుడని కొనియాడారు. నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని, దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటోందని ఉప్పయ్య ఆందోళన చెందేవారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ఉద్యోగాలు లభించే వరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేస్తూ అనేక పోరాటాలు చేశారనిగుర్తుచేశారు.సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై, వారికి నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా పోరాటాల్లో ఉప్పుల ఉప్పయ్య చురుకుగా పాల్గొన్నారని అన్నారు. పేదలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం తన శక్తిమేరకు కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగత జీవితంలో అనేక కష్టాలు ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాటాన్ని వీడకుండా, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి చివరి వరకు జీవించారని పేర్కొన్నారు.ఉప్పుల ఉప్పయ్య మరణం సీపీఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఆయన ఆశయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉప్పయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి అందే సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సంతాప సభలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని ఉప్పుల ఉప్పయ్యకు



ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలాపించిన గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సిపిఎం శాఖ కార్యదర్శి కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం, సిరికొండ గ్రామ సర్పంచ్ బొర్రా వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, మాజీ సర్పంచ్ మామునూరి ఉపేందర్, సిపిఎం మండల నాయకులు కిన్నెర పోతయ్య, పి దమర్తి అశోక్, దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, వెలుగు మధు, కాంపాటి జానయ్య, దోసపాటి చిన్న శ్రీను, మీసాల వెంకన్న, నవిలే వెంకన్న, గురజాల నాగయ్య, వెంకటమ్మ, బోడ పట్ల హుస్సేన్, కొండ శ్రీరాములు, పొడపంగి దేవయ్య, సతీష్, పల్లెల్లె రామ్ లక్ష్మణ్, లచ్చుమల్ల సత్యం, శాంతినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ దోసపాటి ఎల్లయ్య, శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం కరస్పాండెంట్ జానీమియా, బిఆర్ఎస్ నాయకులు జిల్లా పల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ ఆరోపణలను ఖండించిన

# కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా**

**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వేలేరు**



ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వేలేరు మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మండలంలో సాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని,త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధికి, ప్రస్తుత మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధికి మధ్య బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బిల్లా యాదగిరి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి సంపత్, జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్,రాజిరెడ్డితో పాటు రాజు, దయాకర్, రాజు యాదవ్, భగవాన్,రవి, అంజయ్య, ఐలయ్య, రాకేష్ రెడ్డి, చిరంజీవి, రజినీకాంత్ యాదవ్, సురేష్, సారయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారంఅక్టోబర్ 26, 2026

## కళాకారుల దినోత్సవమును పురస్కరించుకొని కళాకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో కళాకారుల దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు శ్రేణులుతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి,అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నాగరాజు మరియు 35 మంది కళాకారులను సన్మానించినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లోకేష్ యాదవ్, బాలాజీ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, పాటి నర్సయ్య,వేల్పుల మురళి,మద్దినేని రమేష్,గుమ్మా రోశయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## నీరు, ఇతర వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి

### ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



**నారాయణఖేడ్, అక్టోబర్ 25:** ఎల్‌నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తుగా అప్రమత్తమై నీటితో పాటు ఇతర వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాగల్‌గిద్ద మండలం మావినెల్లి కిషన్ నాయక్ తండాలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అంతకుముందు గ్రామం, తండాలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నీరు, ఇతర వనరులను వృథా చేయకుండా పొదుపు పాటిస్తూ సమష్టిగా కరువు పరిస్థితులను ఎదుర్కోవాలని సూచించారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని వివరించారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పేదలు తమ స్వగ్రామాలు, తండాల్లోని సొంత స్థలాల్లోనే ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన పేదలందరూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విఠల్‌రావు, మాజీ సర్పంచ్ మనోహర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటార్ విషయంలో తమ్ముడిని కొట్టి చంపిన అన్నను అరెస్టు చేసిన పోలీసులు



**మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 25):** అచ్చంపేట మండలం సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బక్క లింగాయపల్లి గ్రామం లో బోరు మోటార్ విషయంలో అన్న బాబు సింగ్ తమ్ముడు కేతావత్ మోహన్ ను కట్టతో కొట్టగా మోహన్ మరణించాడు. అట్టి నేరంపై మర్డర్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా నిందితుడు అయిన బాబు సింగ్ ను శనివారం సాయంత్రం అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేయించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 25):**



పట్టభద్రుల ఎమ్మెల్సీకి డిగ్రీ చదివిన విద్యార్థుల నుంచి ఓటర్ నమోదు కార్యక్రమం అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు చేపట్టాలని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో, అర్హులైన పట్టభద్రుల ఒదరూ ఓటరుగా నమోదు చేసుకునేలా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని,అర్హులైన పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకునేలా చూడాలని గ్రామాల్లోని డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులకు సమాచారం అందించాలని,అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో కృషి చేయాలని, దరఖాస్తుకు చివరి తేదీ: 06-11-2026 ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఫారం-18 లింక్ ద్వారా పొందవచ్చుననికావున బల్మూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఈ కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా తీసుకొని, అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సత్తుపల్లిలో మట్టా రాజకీయ వ్యూహం

### ఎన్నికలకు రెండేళ్ల ముందే కాంగ్రెస్ దూకుడు ప్రత్యర్థులకు సవాల్

**మీడియా టుడే/ సత్తుపల్లి - అక్టోబర్ 25**



సత్తుపల్లి రాజకీయాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలైంది! ఎన్నికలకు రెండేళ్ల ముందే ప్రజల నాడి పట్టడం, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం. ఇలా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రాజకీయ వ్యూహానికి పదును పెడుతున్నారనే చర్చ నియోజకవర్గంలో ఆసక్తి రేపుతోంది.ప్రజలే బలం.. సంక్షేమమే అస్త్రం!ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా? క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి ఎలా ఉంది? ప్రజల్లో ఎక్కడైనా అసంతృప్తి ఉందా? అనే అంశాలపై దృష్టి సారిస్తూ, ప్రతికూలతలను ముందుగానే గుర్తించి అధిగమించే ప్రయత్నం మట్టా వర్గం రాజకీయాల్లో కీలకంగా కనిపిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంతోనే ప్రజల మద్దతును మరింత బలోపేతం చేసుకోవాలన్నది వారి వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు క్యాడర్‌పై పట్టు. ప్రత్యర్థులకు గట్టి పోటీ! రాజకీయాల్లో గెలుపు కేవలం ప్రచారంతో రాదు. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం బలంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలకు తావులేకుండా నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపై నడిపించడం ఇప్పుడు కీలకంగా మారింది. పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ, ప్రజల్లో నిరంతరం ఉండే నాయకత్వమే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బలంగా నిలవనుంది. ప్రత్యర్థుల బలానికి అభివృద్ధితోనే చెక్!సత్తుపల్లిలో రాజకీయంగా బలమైన ప్రత్యర్థులను ఎదుర్కోవడం సవాలుతో కూడుకున్నదే. అయినా వ్యక్తిగత విమర్శలు, రాజకీయ కక్షలకు ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రజా సమస్యలు, సంక్షేమం, అభివృద్ధినే ప్రధాన అజెండాగా ముందుకు తీసుకెళ్లడం మట్టా దయానంద్ విజయ్ కుమార్ రాజకీయ శైలిలో ప్రత్యేకతగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో సాధించిన విజయం ఆయనకు నియోజకవర్గ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.రెండేళ్ల ముందే ఎన్నికల చదరంగం.ఎన్నికల గడువు సమీపించ కముందే ప్రజాభిప్రాయాన్ని అంచనా వేయడం, పార్టీ బలాబలాలను బేరీజు వేయడం, కేడర్‌ను సమాయత్తం చేయడం వంటి చర్యలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనున్నాయి. సంక్షేమ పథకాల అమలు, స్థానిక అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కనిపించే ఫలితాలే కాంగ్రెస్ భవిష్యత్ విజయావకాశాలను నిర్ణయించనున్నాయి.సత్తుపల్లిలో ఆట మొదలైంది. పావులు కదులుతున్నాయి! రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని మరింత పెంచుకుంటుందా? మట్టా దంపతులు మరోసారి విజయపతాకం ఎగురవేస్తారా? అన్నది ఇప్పుడే చెప్పలేకపోయినా, ఎన్నికలకు రెండేళ్ల ముందే రాజకీయ వ్యూహాలకు పదును పెట్టడం మాత్రం సత్తుపల్లి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం



**మీడియా టుడే ఖమ్మం :** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాస్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు -- వ్యవసాయంపై వాటి ప్రభావం, ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, చలో ఢిల్లీ కార్యక్రమాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు శ్రీ రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో పాటు టీపీసీసీ కోఆర్డినేటర్లు, ఖమ్మం కన్వీనర్లు దుద్దిళ్ల శ్రీనుబాబు, వేగి వెంకటేష్ గారితో పాటు ఖమ్మం సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ : ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల కారణంగా వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ పంటల సాగు, నీటి వినియోగంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, తాగునీటి వనరులను కాపాడుకోవాలని, విద్యుత్ పరికరాలు, బహిరంగ విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తడిచేతులతో విద్యుత్ పరికరాలను తాకకూడదని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, అర్హులైన ఓటర్లు తమ వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు సంబంధిత నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను, రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్లు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పట్టభద్రుల ఓటు నమోదు నుంచి పోలింగ్ వరకు అప్రమత్తంగా ఉండాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**మీడియా టుడే/ సత్తుపల్లి - అక్టోబర్ 25.** త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కల్లూరు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు.హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు, మహిళలకు స్కూటీల పంపిణీ వంటి హామీలపై యువత, మహిళల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రైతులకు సాగునీటి సమస్యలు, నాణ్యమైన విద్యుత్ కొరత, గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కొనసాగుతున్నాయని విమర్శించారు .కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం హామీ అమలుపై కూడా ప్రజల్లో ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. అభివృద్ధి పనులు మందగించాయని, సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. రైతులు, యువత, నిరుద్యోగులు, మహిళలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.పెరిగిన నిత్యావసరాల ధరలు.ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు.నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సండ్ర అన్నారు. బియ్యం ధరలు పెరగడం కుటుంబాల ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పట్టభద్రుల ఓటే విజయానికి కీలకం.ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవాలని సండ్ర వెంకటవీరయ్య సూచించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ హామీలు, నిరుద్యోగ సమ స్యలు, ఉద్యోగుల ఇబ్బం దులు, రైతుల కష్టా లు, పెరుగుతున్న ధరలు వంటి అం శాలను ప్రజల్లోకి తీసు¬కెళ్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతీఒక్కరు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పుర కౌన్సిలర్లు, పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్,ఇస్మాయిల్, ఇంతియాజ్, దార్ల నరసింహారావు,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకం

### ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనాలి -ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని పరకాల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లోని సమ్మక్క--సారలమ్మ గద్దెల సమీపంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి కార్యకర్త ముందుండి పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యావంతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ఉద్యోగ నియామకాల వివరాలను గ్రాడ్యుయేట్లకు వివరించాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పరకాల నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కోసం మండలాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓటర్ల తొలగింపునకు వ్యతిరేకంగా నవంబర్ 1న తెలంగాణ కాంగ్రెస్ చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిణామాలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలో పూర్తిస్థాయిలో నియమిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, ఎండీ ఆయూబ్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు కక్కిరేణి శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఆఫీసు బేరర్స్ సమావేశాన్ని ఈనెల 28న జయప్రదం చేయండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**హైదరాబాద్ అక్టోబర్ 25 (మీడియా టుడే)** హైదరాబాదులోని మగ్దూం భవన్ లో జరిగి బీసీ హక్కుల సాధన సమితి 28న రాష్ట్ర ఆఫీసు బేరర్స్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ దశరథ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అంబటి బాపు రాజుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి హక్కుల సాధన సమితి ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో సంఘం సభ్యత్వంతో పాటు గ్రామ శాఖ మండల శాఖ జిల్లా శాఖ నిర్మాణం చేసి రంగారెడ్డి జిల్లాలో మహాసభలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల సాధన సమితి బీసీల పక్షాన నిలబడి బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తున్నదని దాదాపు శతాబ్దం తర్వాత దేశంలో కులగణన కోసం జరుగుతున్న పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి నాయకత్వం వహిస్తున్నదని ఇప్పుడు గాని కులగణన జరగకపోతే బీసీలకు మరో 10 సంవత్సరాల పాటు వెనుకబాటుతనం గురికాక తప్పదని, బీసీ లందరూ గ్రహించాలని ముఖ్యంగా బిజెపిలో ఉన్న బీసీలు మౌనం వీడి నైతిక బాధ్యత వహించి బీసీల రక్షణ కోసం నడంబిశీచాలని ఆయన కోరారు.



## పాలు తాగే వయసులో మద్యం సీసాలా? గరిడేపల్లి వైన్స్ నిర్వాహకుల బరితెగింపు



**గరిడేపల్లి: అక్టోబర్ 25: మీడియా టుడే:** లాభాల కక్కుర్తితో విద్యార్థుల జీవితాలతో చెలగాటం.. పర్మిట్ రూమ్‌లో దోపిడీ, కల్తీ మద్యంపై భగ్గుమంటున్న స్థానికులుభవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన పది, ఇంటర్ విద్యార్థుల చేతులకు పుస్తకాలకు బదులు మద్యం సీసాలు అందుతున్నాయి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న వైన్స్ నిర్వాహకులు లాభాల కక్కుర్తితో నిబంధనలను బొందపెట్టి బరితెగిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా, యూనిఫాం డ్రెస్సుల్లో ఉన్న విద్యార్థులని కూడా చూడకుండా మైనర్లకు యథేచ్ఛగా మద్యం విక్రయిస్తూ వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. పసిమొగ్గలాంటి విద్యార్థులను మద్యం రొంపిలోకి దింపుతూ, వారి జీవితాలను పాడుచేస్తున్న ఈ వ్యాపారుల నిర్వాకంపై స్థానికులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పర్మిట్ రూమ్‌లో 'దోపిడీ రాజ్యం'.. కల్తీ మద్యంపై అనుమానాలుకేవలం మైనర్లకు మద్యం అమ్మడమే కాకుండా, సదరు వైన్స్ నిర్వాహకులు ఇతర అక్రమాలకు కూడా తెరలేపారు?అధిక ధరల బాదుడు వైన్స్ పక్కనే ఉన్న పర్మిట్ రూమ్‌లో కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్లను (ఎం ఆర్ పి) కంటే అధిక ధరలకు విక్రయిస్తూ మందుబాబులను నిలువునా దోచుకుంటున్నారు. అంతేకాకుండా, అక్కడే ఫుడ్ కొనాలని ఒత్తిడి చేస్తూ అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.?కల్తీ మద్యం విక్రయాలు? ఖరీదైన మద్యం సీసాల సీల్ చాలా జాగ్రత్తగా ఓపెన్ చేసి, అందులో నాసిరకం బ్రాండ్లను నింపి రీ-సీల్ చేసి విక్రయిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న ఈ దందాపై తక్షణమే విచారణ జరగాల్సి ఉంది.?అధికారుల నిద్రమత్తు మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ??ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు కంటిన్యూగా కళ్లు మూసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గరిడేపల్లి వైన్స్ ముందు రోజూ అక్రమాలు జరుగుతున్నా తనిఖీలు చేపట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపమే వైన్స్ నిర్వాహకుల బరితెగింపునకు కారణమని, కొందరు అధికారులకు నెలవారీ మామూళ్లు అందుతున్నాయనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది.ప్రభుత్వానికీ, ఎక్సైజ్ శాఖకూ సవాల్ప్రభుత్వం తక్షణమే స్పందించాలి: మైనర్లను మత్తుకు బానిసలను చేస్తున్న ఇలాంటి వైన్స్ షాపులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి. మద్యం షాపుల లైసెన్సులు రద్దు చేసేలా కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే తరతరాల భవిష్యత్తు నాశనమవుతుంది.?ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి: జిల్లా స్థాయి ఎక్సైజ్ ఉన్నతాధికారులు తక్షణమే గరిడేపల్లి వైన్స్‌పై దాడి చేసి నాణ్యతా పరీక్షలు ( క్వాలిటీ టెస్ట్) నిర్వహించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వైన్స్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.హెచ్చరిక: సమాజ భవిష్యత్తు అయిన మైనర్ల జీవితాలతో ఆడుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని స్థానికులు, ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి కఠిన చర్యలు తీసుకోకపోతే ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేస్తున్నారు.

## ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ ముగింపు

**భైంసా అక్టోబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** మోహన్ రావు పటేల్ ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ తరగతులు నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు మాట్లాడుతూ అధ్యాపకులు మూడు నెలలుగా ఎంతో శ్రద్ధతో శిక్షణ అందించి పోలీస్ ఉద్యోగాలు సాధించేలా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోలీస్ యూనిఫాం ధరించి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. పోలీస్ టోపీ ధరించి, లాఠీ చేతబట్టి ప్రజలకు సేవలందించే స్థాయికి ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు ట్రస్ట్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు ప్రజాట్రస్ట్ అండగా ఉంటుందని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



మీడియా టుడే

సోమవారంఆక్టోబర్ 26, 2026

## చల్లగరిగలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు, నగదు

**బహుమతుల పంపిణీ చేసిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి/చిట్యాల మీడియా టుడే అక్టోబర్ 25**

భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో జి ఎస్ ఆర్ సిసిపిఎల్ -3 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విజేతలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా పట్టుదలతో క్రీడల్లో రాణించాలని, అదే సమయంలో విద్యలోనూ ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాల్లో నిలిచిన జట్లకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెంట మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, స్థానిక సర్పంచ్, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచులు,మండల నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి రిషితకు ఆశీర్వాదాలు అందించిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి

**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



గీసుగొండమండలంలోని మచ్చాపురం గ్రామంలో మర్రి సునీత (చిన్న) -- మధుకర్ యాదవ్ దంపతుల కుమార్తె చిరంజీవి రిషిత ఫల, పుష్ప, నూతన వస్త్రాలంకరణ వేడుకకు ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి రిషితకు కానుక అందజేసి ఆశీర్వదించారు. చిన్నారి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి రిపోర్టర్ వేల్పుల మమత--సురేష్ యాదవ్ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లి భాస్కర్, బత్తిని భాస్కర్‌తో పాటు గండు రాజు, రాజేష్, కందికొండ రాజు, బోడ హరి నాయక్, నమిండ్ల రవి, అంగోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు

**- చింతకింది ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీగా దరఖాస్తుల సేకరణ**

**- ఎన్ఎస్ఎల్ అపార్ట్‌మెంట్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్న గ్రాడ్యుయేట్లు**



**మీడియా టుడే, హబ్సిగూడ, అక్టోబర్ 25:**

హబ్సిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చింతకింది ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. హబ్సిగూడలోని ఎన్ఎస్ఎల్ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రాడ్యుయేట్లు పాల్గొని ఓటరు నమోదు కోసం దరఖాస్తు ఫారాలను అందజేశారు. గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు అర్హులైన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేట్లకు నమోదు ప్రక్రియపై సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హబ్సిగూడ కన్వీనర్ కట్ట భాస్కర్, జిల్లెల్ల రవీందర్ రెడ్డి, బొమ్మగాని రఘుపతి గౌడ్, బండి పద్మ, అల్కాపూరి సురేష్, పుల్లూరి భాస్కర్, వేములకొండ వెంకన్న గౌడ్, రాజు నాయక్, రమేష్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, గుండేటి వెంకటేష్, గోల్డ్ శీను, మహేందర్, కో-కన్వీనర్ కొండేరు స్రవంతి, అడపాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజశ్యామల ఆలయంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్ 25:**

మండల కేంద్రంలోని శ్రీ రాజశ్యామల ఆలయంలో గౌతమ్ శర్మ నిర్వహించిన అమ్మవారి కుంకుమార్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.

## వరికుప్పల మల్లేష్ కుటుంబానికి ?83 వేల ఆర్థిక సహాయం అందించిన 1992--93 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జెడ్.పి.హెచ్.ఎస్. 1992--1993 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తమ ఆత్మీయ మిత్రుడు కీర్తిశేషులు వరికుప్పల మల్లేష్ కుటుంబానికి అండగా నిలుస్తూ, మొత్తం ?83,000 ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. కష్టకాలంలో మల్లేష్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో బ్యాచ్ మిత్రులందరూ తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ మిత్రమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్నేహం అంటే సంతోషాల్లోనే కాదు, కష్టసమయాల్లోనూ ఒకరికొకరు అండగా నిలవడమేనని ఈ కార్యక్రమం ద్వారా మిత్రమండలి చాటిచెప్పింది. భవిష్యత్తులోనూ తమ బ్యాచ్‌కు చెందిన మిత్రులు, వారి కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందిస్తూ ఐకమత్యంతో ముందుకు సాగుతామని 1992 -1993 మిత్రమండలి సభ్యులు తెలిపారు. ఎన్నారై మిత్రులు, ఇతర బ్యాచ్ సభ్యులు అందించిన సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నాయికోడె నగేష్, మామిడి ఇంద్రారెడ్డి, కట్టెకోల శ్రీను, కోల పురుషోత్తం, సాయిని శంకర్, వాకిటి వెంకట్ రెడ్డి, నాతి బిక్షపతి, పాశం అనంతరెడ్డి, గంట వేమల్ రెడ్డి, యాస తిరుమల్ రెడ్డి, ఎం.డి. ఖలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల అనిల్ కుటుంబానికి రెడ్డి యూత్ ఆర్థిక సహాయం

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన గంధమల్ల అనిల్ మరణించడంతో వారి కుటుంబానికి రెడ్డి యూత్ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కష్ట సమయంలో అనిల్ కుటుంబానికి మనోధైర్యాన్ని అందిస్తూ, రెడ్డి యూత్ సభ్యులు విరాళాలను సేకరించి మొత్తం ?33,000 (ముప్పై మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సుదర్శన్ రెడ్డి ,పైళ్ల లింగ రెడ్డి ,ముసుకు వికాస్ రెడ్డి , పీసరి శ్రీకాంత్ రెడ్డి ,పైల్లా నిఖిల్ రెడ్డి ,పైళ్ల మహేష్ రెడ్డి ,కంధి అనిల్ రెడ్డి ,పైళ్ల నవీన్ రెడ్డి , పైళ్ల యశ్వంత్ రెడ్డి,మామిడి శివ రెడ్డి,పైళ్ల ఉదయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం - కరీంనగర్ లో జరగబోయే యువ ర్యాలీని విజయవంతం చేయాలి**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 25**

:భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అధ్వర్యంలో ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో శక్తి కేంద్రాల వారిగా టిఫిన్ బైఠక్ నిర్వహించారు. గాలిపల్లి , దాచారం గ్రామంలో నిర్వహించిన టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం హాజరయ్యారు ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ పార్టీ ని సంస్థాగతంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం కార్యకర్తల బాధ్యత అని అన్నారు నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం టిఫిన్ బైఠక్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఇటువంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు అదేవిధంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నిర్వహించనున్న యువకుల ర్యాలీని విజయవంతం చేసేందుకు ఇల్లంతకుంట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేస్తూ ర్యాలీ విజయవంతానికి కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ, మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, భారతీయ జనతా పార్టీ యువమోర్చా అధ్యక్షుడు మంత్రి అరుణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య , మాజీ మహిళా మోర్చ అధ్యక్షురాలు ఎంద్ర ప్రమోద, రాజు, భూత్ అధ్యక్షులు సుధగోణి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు పొన్నం కృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలి

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 25:**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కొడకండ్ల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి సుధీర్ కుమార్ కార్యకర్తలకి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిపై నాయకులతో సమీక్షించి, అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటు నమోదు పై అవగాహనా కల్పించాలి. గతంలో కరోనా సమయంలోనూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు నీరు, విద్యుత్ సహా అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ఈ రేవంత్ రెడ్డి చేతులెత్తేశాడు. నా వల్ల కాదు అంటున్న ముఖ్యమంత్రి ఎందుకు ఆ కుర్చీలో ఉన్నావ్ మరి దేవాదుల ప్రాజెక్టులో పంపులు ఎందుకు ఆన్ చేయలేదు? అధికారులను అడిగితే కనీసం మోటార్లు కూడా రిపేర్ చేసేందుకు డబ్బులు లేవు అంటున్నారు అని మొర పెట్టుకుంటున్నారు. కరెంట్ కోతల పాపం నీదేకరోనా సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆదుకున్న ఘనత కేసీఆర్ ది పాపాత్ముడు.. ఎనిమిది నెలలు కష్టమే అని చేతులు ఎత్తేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇదంతా రేవంత్ రెడ్డి చేసిన పాపమే. ఇప్పటికైనా కళ్ళు తెరవండి..చంద్రబాబు నీలాగా చేతులెత్తేశాడా...!ఒకప్పుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ లో భూముల రేట్లు అధికం గా ఉన్నాయ్ అన్నారు కానీ ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ లో భూముల ధరలు పెరుగుతున్నాయి,తెలంగాణ లో పడిపోతున్నాయి. దీనికి కారణం ఈ మూర్ఖపు రేవంత్ రెడ్డే కారణం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల



భాగస్వామ్యం పెరిగేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు అలయ్ బలయ్ వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అలయ్ బలయ్ వేడుకలు**

**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 25**

న్యూస్: ఆలేరు నియోజకవర్గంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి బంద్రు శోభారాణి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయత, సోదరభావానికి ప్రతీకగా నిలిచే అలయ్ బలయ్ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. పరస్పర ఆత్మీయతను చాటుతూ, ఐక్యతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు హాజరయ్యారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రముఖ గాయని, తెలంగాణ ఉద్యమకారిణి విమలక్క, ఆర్టీఐ సభ్యులు అయోధ్య రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గాయకుడు నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ప్రముఖులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, ప్రముఖుల పరస్పర పలకరింపులు, ఆత్మీయ సంభాషణలతో వేడుక ప్రాంగణం సందడిగా



మారింది. తెలంగాణ ప్రత్యేక తను చాటిచెప్పే ఇలాంటి సంప్రదాయ కార్యక్ర మాలు ప్రజల మధ్య ఐక్యతను, స్నేహభా వాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు పేర్కొన్నారు. సంప్రదా యాల పరిరక్షణతో పాటు సామాజిక సామరస్యాన్ని పెంపొం దించడంలో అలయ్ బలయ్ వేడుకలు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల హాజరుతో ఆలేరు అలయ్ బలయ్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

# రహీమ్ ఖాన్ పేట గ్రామంలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**విద్యతోనే భవిష్యత్ ఉన్నతంగా మారుతుంది**

**ప్రతి మాదిగ విద్యార్థి ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందుకొని క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలి**

**ఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ**

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రహీమ్ ఖాన్ పేట గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఎస్ ఎఫ్ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ) గ్రామ,మండల కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామంలో మాదిగ విద్యార్థిని, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కమిటీలను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ మండల అధ్యక్షులు జిట్ట యాదగిరి మాదిగ, ఎమ్మార్పియస్ నియోజకవర్గ నాయకులు గురుకు యాదగిరి మాదిగల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎంఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జీవితాన్ని మాదిగ జాతి కోసం త్యాగం చేసి అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ ఫలాలు సాధించారని వర్గీకరణ ఫలాలు ప్రతి ఒక్క మాదిగ, ఉపకులాల విద్యార్థి అందిపుచ్చు కోవడం కోసం ఉన్నతంగా చదువుకోవాలని మరియు ఎవ్వరూ చదువులో డ్రాపౌట్ కావద్దని విద్య సంస్థ ల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎం ఎస్ ఎఫ్ కమిటీ దృష్టికి తీసుకురావాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని తెలియజేయడం జరిగింది. అనంతరం ఎం ఎస్ ఎఫ్ బాయ్స్ కమిటీ గర్ల్స్ కమిటీ లు ఎన్నిక చేయడం జరిగింది. ఎం ఎస్ ఎఫ్ బాయ్స్ కమిటీ: అధ్యక్షులు : బూడిద పవన్ మాదిగ; అధికార ప్రతినిధి : గురుకు జశ్వంత్ మాదిగ; ప్రధాన కార్యదర్శి :బూడిద మనోజ్ కుమార్ మాదిగ; ఉపాధ్యక్షులు : గాదె క్రాంతి మాదిగ; కార్యదర్శి : జిట్టా శ్రీమంజునాథ మాదిగ;కార్యవర్గ సభ్యులు:గంధమల తనుష్ మాదిగ,గురుకు జయాంశ్ మాదిగ,బూడిద విశాల్ మాదిగ, గంధమల తేజ మాదిగ,చింతల ఫన్నీ మాదిగ,ఎం ఎస్ ఎఫ్ గర్ల్స్ కమిటీ అధ్యక్షులు : బూడిద లోకేశ్వరి మాదిగ;అధికార ప్రతినిధి : జిట్టా ఛాయశ్రీ మాదిగ;ప్రధాన కార్యదర్శి : బూడిద భవిత



మాదిగ;ఉపాధ్యక్షులు : బూడిద స్నేహ మాదిగ; కార్యదర్శి : జిట్టా యమునాశ్రీ మాదిగ;కార్యవర్గ సభ్యులు గంధమల ధనలక్ష్మి మాదిగ, గురుకు సంహిత మాదిగ, బూడిద లోహిత మాదిగ, గంధమల జాను మాదిగలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు జిట్టా యాదగిరి మాదిగ, ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గురుకు యాదగిరి మాదిగ, బూడిద ఆంజనేయులు మాదిగ, మండల నాయకులు బూడిద నర్సింహ్మా మాదిగ,గురుకు విజయ్ మాదిగ, బూడిద విజయ్ మాదిగ, పత్తెపురం వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ప్రతి రైతు పొలంలో పారమ్ ఫండ్ నినాదం

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**

ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ప్రతి రైతు పొలంలో పారమ్ ఫండ్ అనే నినాదంతో విబి జీ రామ్ జీ పథకంతో గ్రామాభివృద్ధికి చేయి చేయి కలుపుదాం! మన గ్రామం మన బాధ్యత. మన వ్యవసాయ భూములు మన సంపద. మన నీటి వనరులు మన భవిష్యత్తు! అనేసంకల్ప బలంతో ముందుకు పోదాం. విబి జీ రామ్ జీ పథకం ద్వారా మన గ్రామంలోనే, మన వ్యవసాయ భూముల్లోనే పనులు చేసుకుంటూ మన గ్రామ ప్రగతికి బాటలు వేద్దాం. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, రైతుల వ్యవసాయ భూములకు మేలు జరుగుతుంది. భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించుకోవడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి, మన గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దడానికి మనమందరం భాగస్వాములం కావలసిన అవసరం ఉంది. ఎలీ నినో ప్రభావంతో మన గ్రామంలో మనం ముఖ్యంగా చేయవలసిన పనులు మనమేం చేద్దాం.(1) గామంలో మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దాం.(2)వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచే పనులు చేపడదాం.(3)మన వ్యవసాయభూముల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇద్దాం (4)గ్రామస్తులందరం సమష్టిగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరిద్దాం.(5)నేల సారాన్ని, ప్రకృతి సంపదను కాపాడుతూ భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం. గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులకు నా యొక్క ముఖ్య మనవి: విబి జీ రామ్ జీ పథకం ద్వారా చేపట్టే పనుల ప్రాధాన్యతను గుర్తించి, మన గ్రామంలో ఉన్న చిన్న సన్నకారు రైతులను ఉపాధి కూలీలను ప్రోత్సహించి కనీసం ఒక గ్రామంలో 30 మంది పనిచేసేటట్లు చూద్దాం. ఈరోజు మనం చేసే కృషి రేపటి తరాలకు నీటి భద్రత! ఈరోజు మనం నాటే మొక్క రేపటి తరాలకు ప్రాణవాయువు! ఈరోజు మనం చేసే గ్రామాభివృద్ధి రేపటి తరాలకు బంగారు భవిష్యత్తు!అవుతుంది. రండి రండి పదండి ముందుకు చేయి చేయి కలుపుదాం మన గ్రామాలను పచ్చగా, సస్యశ్యామలంగా తీర్చిదిద్దడంలో మనం భాగస్వామ్యం అవుదాం అని పిలుపునివ్వడం జరిగింది !

# 73వ సీనియర్ ఉమెన్స్ జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ లో జరిగిన 73వ సీనియర్ ఉమెన్స్ జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్ జరిగాయి. ఇట్టి కబడ్డీ సెలక్షన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా నలుమూలల నుండి సుమారుగా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్స్ కి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ బుర్ర మహేందర్ యాదవ్ పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివారం రోజు సెలక్షన్స్ అయినటువంటి క్రీడాకారులు ఈనెల 28 , 29 30 తేదీలలో ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరుగు 73వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గంధమల్ల కుమార్, జాయింట్ సెక్రటరీ సింగం విజయ్ , పూల చంద్రకుమార్ , మంగళగిరి నరేష్ , నేషనల్ రిఫరి మరాటి లింగస్వామి , ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పారానంది రాహుల్ , రవితేజ , తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన యాస రాజు రెడ్డి కుమార్తె పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో అలయ్-బలయ్ కార్యక్రమం

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆదివారం రోజు బండ్రు ఫౌండేషన్ - బండ్రు శోభారాణి భాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలయ్ - బలయ్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మరియు ఉద్యమ నాయకులు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని వై.బి.ఆర్ గార్డెన్ లో యువ నాయకులు, ఆత్మీయ సోదరులు పల్సం మహేష్(కాల్వపల్లికి చెందిన పల్సం రాజు కుమారుడు), ఈశ్వరి నిశ్చితార్థ వేడుకకు ఆత్మీయులు, యువకులతో కలిసి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్.

# ఆలేరు హైస్కూల్‌లో జయేష్ రంజన్ ఐఏఎస్ జన్మదిన వేడుకలు

## దీనా శరణ్య ఎన్జీవో ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/ మీడియా టుడే:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలేరు హైస్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. దీనా శరణ్య ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జయేష్ రంజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆనందాన్ని పంచుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంతోపాటు విద్యార్థులతో సంతోషాన్ని పంచుకోవడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుంగ కుమార్, సీహెచ్ కృష్ణ, గంగదారి శ్రావణ్ కుమార్, సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ సమస్యకు పరిష్కారం

**యాచారం, అక్టోబర్ 25(మీడియా టుడే):**



మండల ంలోని నంది వన పర్తి గ్రామంలోని గోరోని బావి సమీపంలో వ్యవసాయం చేస్తున్న రైతుల విద్యుత్ సమ స్యకు పరిష్కారం లభించింది. రైతుల విజ్ఞప్తి మేరకు బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి చొరవతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులు తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్‌తో సాగుకు విద్యుత్ సౌకర్యం మెరుగుపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక చేయూత



**పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 25**
చెన్నారావుపేట మండలంలోని ముగ్ధంపురం గ్రామంలో స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక చేయూతను అందించారు. ముగ్దశీపురం గ్రామానికి చెందిన ఎస్. ఎస్. సీ.1995-96 బ్యాచ్ చెన్నారావుపేటకు చెందిన ఆరెల్లి ప్రభాకర్ తండ్రి ఆరెల్లి యాకయ్య (78) ఈనెల 16న, అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా ఆదివారం స్నేహితుడి కుటుంబాన్ని తోటి మిత్రులు పరామర్శించారు. తొలుత యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తోటి మిత్రులు రూ. 15,600ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్.ఎస్.సీ.1995-96 బ్యాచ్ మిత్రులు పాతముగ్ధంపురం గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్ గౌడ్, ముగ్ధంపురం మాజీ సర్పంచ్ పెండ్యాల ప్రభాకర్,కుండె కుమారస్వామి, సంకటి రాజేంద్రప్రసాద్, చల్ల రాజు,గట్ల రాంబాబు,నన్నెబోయిన కుమారస్వామి, డాక్టర్ వెల్దండి మధు,డాక్టర్ అమ్మ రవి,కోల రమేష్,శ్రీనివాస్, రమేష్,అనిల్, వీరభద్రయ్య, అశోక్,రాజు తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**ఆలేరు ఆర్సీ,అక్టోబరు 25/మీడియా టుడే:**



నల్లగొండ-ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అర్హులైన పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఆర్ఎస్‌కే ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నవంబర్ 1వ తేదీ నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా డిప్లొమా పూర్తి చేసి, కనీసం మూడేళ్లు పూర్తయిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు అవసరమైన ధ్రువపత్రాలతో ఫారం-18 ద్వారా నవంబర్ 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలు, ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావిస్తూ వారి హక్కుల కోసం పోరాడే ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.ప్రతి అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య హక్కైన ఓటును వినియోగించుకోవాలని డా. ర్యాకల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొని ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ

## మెగా రక్తదాన శిబిరం ప్రజలకు అవగాహన




**గరిడేపల్లి: అక్టోబర్ 25: మీడియా టుడే:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కే. నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్మలచెరువు రోడ్డు చౌరస్తాలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను ప్రజలకు వివరిస్తూ పోలీస్ కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. అలాగే, రేపు నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో గరిడేపల్లి మండల ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పోలీస్ కళాబృందం సభ్యులు ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పించారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ స్వాధీనం

## వాహన యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( అక్టోబర్ 25)**



గద్వాలలో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని గద్వాల రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టిప్పర్ (నంబర్టీ08 ఖథీ5564)ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి జమ్మిచేడు గ్రామానికి చెందిన వాహన యజమాని సత్తన్నతో పాటు టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# రేగులగడ్డ తండాలో భవన నిర్మాణ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం

## రేపటి మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు



**గరిడేపల్లి: అక్టోబర్ 25: మీడియా టుడే:**
భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా గ్రామంలో కార్మికుల విస్తృతస్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి గ్రామ కన్వీనర్ సుధాకర్ అధ్యక్షత వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపు చేపట్టబోయే మహా ధర్నాను భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.?భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.?ప్రధాన డిమాండ్లు:?లేబర్ కోడ్‌లు: కార్మిక వ్యతిరేక కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేసి, పాత చట్టాలనే అమలు చేయాలి.?పింఛన్ వసతి: భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండగానే పింఛన్ సదుపాయం కల్పించాలి.?స్కాలర్‌షిప్‌లు: కార్మికుల పిల్లల చదువుల కోసం పాత పద్ధతిలోనే స్కాలర్‌షిప్‌లను వెంటనే పునరుద్ధరించాలి.?పని ప్రదేశాల్లో భద్రత: కార్మికులకు పని చేసే ప్రదేశాలలో తగిన రక్షణ మరియు భద్రతా పరికరాలు కల్పించాలి.?ఈ సమావేశంలో మండల నాయకులు మరియు స్థానిక భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునిపంపుల ఐకేపీ కేంద్రం అభివృద్ధికి సహకరించిన వారాహి ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యానికి ఘన సన్మానం

**రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించడమే లక్ష్యం**

**గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 25:రామన్నపేట,ప్రతినిధి**
మునిపంపుల గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన దాన్యం కొనుగోలు కేంద్రం స్థలాన్ని చదును చేసి, రైతులకు మార్కెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి గత 12 రోజులుగా యంత్రాలతో పనులు చేపట్టి సహకరించిన వారాహి ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, మార్కెట్ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ ఐకేపీ కేంద్రం స్థలం చదునుగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతులకు మార్కెట్ సౌకర్యాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో వారాహి ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం ముందుకు వచ్చి గత 12 రోజులుగా యంత్రాల సహాయంతో స్థలాన్ని చదును చేయించడం అభినందనీయమన్నారు. రైతుల ప్రయోజనాల కోసం సహకరించిన వారందరికీ గ్రామ ప్రజలు, రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి,రైతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్,మార్కెట్ అభివృద్ధి కమిటీ గౌరవ సభ్యులు మామిడి పద్మారెడ్డి,కట్ట యాదయ్య, తాళ్లపల్లి జితేందర్, మామిండ్ల అశోక్, తాళ్లపల్లి దుర్గయ్య, మామిడి పాండురెడ్డి, తొలుపునూరి చంద్రశేఖర్, ఏలూరి రవి,ఎండీ నజీరొద్దీన్,భాషపాక యాదయ్య,వార్డు సభ్యులు యాదాసు లక్ష్మణ్,మేకల రాములు, వారాహి ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్య ప్రతినిధులు నంబూరి కిరణ్,చంద్రన్న, తరుణ్,మార్కెట్ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయడం కోసం సమావేశం

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు25/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్ పోతాయ గడ్డ, మోత్కూరు మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు కోసం తేదీ:26-10-2026 సోమవారం రోజున ఉదయం11-00 గంటలకు జరుగు అఖిలపక్ష సన్నాహక సమావేశానికి, మోత్కూరు,గుండాల,అడ్డగూడూరు,ఆత్మకూరు(ఎం),మండలాల విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారస్తులు ప్రజలు బోనగిరి హైదరాబాద్ వెళ్ళుటకు మన ప్రాంతం నుండి తొర్రూరు సూర్యాపేట డిపోల ఆర్టీసీ బస్సులు నడుస్తున్నప్పటికీ, తిరుమలగిరి నుండి వచ్చే ప్రతి బస్సుకు ప్రయాణికులు నిలబడే వస్తున్నారు, మన ప్రాంత ప్రజలు బస్సు ఎక్కి ప్రయాణం చేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున, మన ప్రాంతంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేస్తే తప్ప మన ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు తప్పుతాయని అందుకోసం మన మోత్కూర్ లో ఆర్టీసీ డిపో ఏర్పాటు కోసం అఖిలపక్షాల నాయకులు అందరము కలిసి స్థానిక ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల సహకారంతోటి ప్రభుత్వాన్ని ఒప్పించి డిపో ఏర్పాటు చేయడం కోసం జరుగు సమావేశానికి అందరూ ఆహ్వానితులే కావున తప్పక రాగలరని విజ్ఞప్తి చేస్తున్నామని మోత్కూరు ఆర్టీసీ డిపో ఏర్పాటు అడక్ కమిటీ ఆహ్వానించింది.

# రెయిన్బో విస్టాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రెయిన్బో విస్టాలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా గారి ఆధ్వర్యంలో, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు గార్ల సూచనల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేందుకు అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రాధాన్యతనిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో పాటు, అర్హులైన ఇతర పట్టభద్రులకు కూడా ఓటరు నమోదు ప్రాముఖ్యతను తెలియజేయాలని పేర్కొన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా కృషి చేయాలని నాయకులు సూచించారు.

# నల్గొండఖమ్మంవరంగల్ఎమ్మెల్సీస్థానం బిజెపిదే

## పాలేరుబి జె పిఅసెంబ్లీఇంచార్జ్ నున్నా రవికుమార్



**నేలకొండపల్లి సెప్టెంబర్ 25 మీడియా టుడే ప్రతినిధి**
పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగాఎమ్మెల్సీఓటర్ల ఎన్రోల్మెంట్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నేలకొండపల్లి మండల పరిధిలోని నాచపల్లి గ్రామంలో ఆన్లైన్ ద్వారా ఓటర్ల నమోదు కార్యక్రమం జరిగింది.పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరైనా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయం సాధించటం ఖాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఉద్యోగాల నియామకాలు నిలిచిపోయాయని నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని.ఉద్యోగులకు కూడా వాళ్ళకి రావాల్సినటువంటి పి.ఆర్.సిలు బెనిఫిట్స్ ఇవ్వటంలో ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని. రిటైర్డ్ ఉద్యోగులకు వాళ్ల సొమ్మును ఇవ్వకుండా వాళ్ళని ఇబ్బందులకు గురిచేస్తుందని ఈ పాపం ఊరికే పోదని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని కచ్చితంగా గెలిపిస్తారని రవికుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటి హనుమంతరావు ,మీగడ గోపి, రాయల మురళీకృష్ణ,అల్లు కృష్ణారావు, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకటేష్, జనగం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైఆర్‌జికేర్ ఆధ్వర్యంలో ఎచ్ఐవి పై అవగాహన సదస్సు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని అరేకోడు గ్రామంలో హెచ్ఐవి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వై. ఆర్ . జి కేర్ సూపర్వైజర్ కర్లకుంట నరేష్ మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, హెచ్ ఐ వి అనేది నాలుగు రకాలుగా వస్తుంది అని -సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని తెలిపారు. ఏఆర్టీ మందులు వాడుతున్న వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం రూ.2వేల పెన్షన్ ఇస్తుందని, ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అరేకోడు గ్రామ సర్పంచ్ అరేంపుల రమాదేవి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరెంపుల రమాదేవి,ఆశ కార్యకర్త నాగమణి, మాజీ సర్పంచ్ ఉప్పుగండ్ల వెంకటనారాయణ, వై.ఆర్.జి. లింక్ వర్కర్ కౌసల్య , మల్లేల వీరయ్య, రామకృష్ణ, పాపారావు, రవి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దాచారం గ్రామంలో బీజేపీ టిఫిన్ బైఠక్ కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 25**



ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలోని 5 వ వార్డు ఈదులకంటిపల్లె భారతీయ జనతా పార్టీ 297వ బూత్ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిని మల్లేశం హాజరై, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్టీ కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట బిజెపి మండల అధ్యక్షులు భూమాల అనిల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలనూరు ముత్తవ్వ మండల నాయకురాలు అల్వాల భారతి మాజీ అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్ , శ్రీనివాస్ నాయక్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పొన్నం కృష్ణ దాచారం 279 బూత్ అధ్యక్షులు మారవేణి రాజు శ్రీశైలం ఉప్పుల జీవన్ రెడ్డి రెడ్డవేణి నర్సింగం రగుడ దేవరాజ్ మ్యాకల మల్లేశం బూసి రెడ్డి బాల్ రెడ్డి కళ్లెం రామ్ రెడ్డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో రూ.2.07 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- రోడ్లు, డ్రైనేజీ, వర్షపు నీటి పైప్‌లైన్ నిర్మాణాలకు శ్రీకారం**

**- నాలుగు పనులతో కాలనీల్లో మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు**



**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:** హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలో రూ.2.07 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పలు కాలనీల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, వర్షపు నీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు.

**పనుల వివరాలు:-** ఇందిరానగర్ లెఫ్ట్: 2, 3, 4, 5, 7వ వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం -- రూ.49.80 లక్షలు.- జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద: డ్రైనేజీ, వర్షపు నీటి పైప్‌లైన్ ర్మాణం -- రూ.70.20 లక్షలు.- సరస్వతీ నగర్: మెయిన్ రోడ్డు నుంచి హెచ్ఎంటీ నగర్ 5వ వీధి వరకు సిమెంట్ రోడ్డు -- రూ.39.40 లక్షలు.- బాపూజీ నగర్: 1, 2వ రోడ్లలో సిమెంట్ రోడ్ల నిర్మాణం -- రూ.49.80 లక్షలు. ఈ పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో రహదారులు, మురుగునీటి పారుదల, వర్షపు నీటి నిర్వహణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి దోహదపడనున్నాయి. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులు దృష్టి సారించనున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్, సంబంధిత అధికారులు, పార్టీ కార్యకర్తలు, కాలనీల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో వైభవంగా నాభిశిల పుష్కర 12వ వార్షికోత్సవం

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:**



ఉప్పల్‌లో నాభిశిల (బొడ్డురాయి) పుష్కర 12వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం నాభిశిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రజల్లో భక్తిభావం, ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ములుగు జిల్లా హోంగార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుని స్పష్టీకరణ**

**జేడి మల్లంపల్లి, అక్టోబర్ 25,(మీడియా టుడే ),**



ములుగు జిల్లాలోని హోంగార్డ్స్ అందరికీ ఇండ్ల ప్లాట్లు మరియు శాశ్వత ఇండ్లు ఇప్పించడంతో పాటు, ఐడెంటిటీ కార్డులు మంజూరు చేయించడం మరియు హోంగార్డ్స్ మిత్రులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడమే మా ముందున్న ప్రధాన లక్ష్యం అని ములుగు జిల్లా హోంగార్డ్స్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు తెలిపారు. తమ కష్టాలను, సమస్యలను పరిష్కరించుకోవడం కోసం హోంగార్డ్స్ మిత్రులందరూ ఒకే తాటిపైకి వచ్చి, ఒకే యూనిట్‌లా నిలబడి తనను సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నమ్మకంతో ఎన్నుకున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అందరూ తనపై ఉంచిన ఈ గొప్ప నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోనని స్పష్టం చేశారు. తోటి మిత్రులందరి సంపూర్ణ సహకారంతో హోంగార్డ్స్ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ధైర్యంగా అధిగమిస్తామని, వారి సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఉప్పల్ భాగాయత్‌లో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం

**- అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు పొందాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:** ఉప్పల్ భాగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గెలాక్సీ క్లాల్టన్ హిల్ అపార్ట్‌మెంట్స్, కాలభైరవ స్వామి ఆలయ రోడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పట్టభద్రులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకొని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, పట్టభద్రులు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఉప్పల్ భాగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అపార్ట్‌మెంట్ నివాసితులు, పట్టభద్రులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు

**పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయాలి**

**- అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలి**



**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యావంతులు, వివిధ కాలనీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుకు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును పొందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఐదుగురు అరెస్ట్




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 25**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాయపల్లిలో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు. పక్క సమాచారంతో ఎస్ఐ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని, పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 35 వేల నగదు, 5 ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# డాక్టరేట్ అందుకున్న బొల్లె చిన్నయ్య




**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 25:**

రాయికల్ మండలం భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బొల్లె చిన్నయ్య....31సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతున్న దృష్యా లూసియానా యూనివర్సిటీ (అమెరికా)... చిన్నయ్య సేవల్ని గుర్తిస్తూ పుణెలో ఆదివారం జరిగిన అవార్డ్స్ ప్రదానోత్సవంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ తనకు పురస్కారం రావడానికి కృషిచేసిన తెలంగాణ కోఆర్డినేటర్ కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న చిన్నయ్యను టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గోవర్ధన్, విజయనందు రావు, రాజు, ముక్కెర శేఖర్, జిల్లా నాయకులు గుట్ట సత్యనారాయణ, పుర్రె శ్రీనివాస్, ఆకు రమేష్, బొల్లె గంగాధర్, పెండెం విజయరాం, పల్లి రాజేందర్, కూరగాయల సురేష్, కోల రాజగోపాల్, రమణి, సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, నాయకులు చంద్రశేఖర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు అభినందించారు.

# ఘనంగా పలిగిరి 25 వసంతాల పాటల పండుగ

**జగిత్యాల-మీడియా టుడే-అక్టోబర్ 25:**




జానపద గాయకుడు, రచయిత, తెలంగాణ ఉద్యమ కారుడు పలిగిరి రాజేందర్ 25 వసంతాల పాటల ప్రస్థానం ఆద్యంతం రక్తి కట్టించింది. ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 సంవత్సరాలలో పలిగిరి రాజేందర్ అనుభవాలను కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గానకోకిల అధినేతలు గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్ లు కొనియాడారు. దాదాపు ఉమ్మడి జిల్లాకు చెందిన 200 కళా కారులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలిగిరి రాజేందర్ ను కళా కారులందరు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన ఉన్నతికి కారణమైన తల్లి దండ్రులను రాజేందర్ ఘనంగా సన్మానించాడు, యూట్యూబ్ ఫేం బోగే అశోక్ వాఖ్యానం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బుర్ర సతీష్ గౌడ్, ఓరుగంటి శేఖర్, గడ్డం రమేష్, అభి, పొద్దుపొడుపు శంకర్, దేవరశెట్టి జనార్దన్, పులి గోవర్ధన్, కొప్పుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం




**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 25:**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఆదివారం జగిత్యాల గంగారాం చర్మ వ్యాధుల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వార్డు సభ్యులు అనుమల్ల రాజుకుమార్ నిర్వహించారు. ఇందులో డెర్మటాలజిస్ట్ డాక్టర్ ఏనుగందుల నరేష్, గైనకాలజిస్ట్ శుభాంగి 150మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ చర్మవ్యాధి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, వార్డు సభ్యులు కల్లెడ గంగాధర్, అత్తినేని వనిత, ఈరవేణి పరశురాం, గ్రామీణ వైద్యులు పొట్ట వత్తిని నాగభూషణం, వేముల సతీష్, అనుమల్ల మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 25:**

రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, నాయకులు బర్కం మల్లేష్, గోపి రాజిరెడ్డి, కొయ్యడి మహిపాల్, శ్రీధర్ రెడ్డి, గంగారెడ్డి, మంద రమేష్, హరీష్ రావు, సుధీర్, నాగరాజు, జక్కుల సాగర్ తదితరులున్నారు.

**106ఏళ్ల వయసులోనూ జీవన్ రెడ్డిని గుర్తించిన.**



రాయికల్ తొలి సర్పంచ్ జైన్ లాబోద్దీన్(106)ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైన్ లాబోద్దీన్ కుటుంబ సభ్యులు ఎవరు వచ్చారని అడగగా... జీవన్ రెడ్డి వచ్చారని ఆయన వెంటనే గుర్తుపట్టి చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అనంతరం జైన్ లాబోద్దీన్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, బర్కం మల్లేష్, కొయ్యడి మహిపాల్, తురగ శ్రీధర్ రెడ్డి, బత్తిని నాగరాజు, షాకీర్, మంద రమేష్, మ్యాకల రమేష్, హరీష్ రావు, సుధీర్, నరేష్, మంజూరు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకోవాలి

**- మల్లాపూర్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:**



మల్లాపూర్‌లోని తిరుమల మిలీనియం అపార్ట్‌మెంట్స్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాసు గౌడ్, హమాలీ శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, కుంటి కృష్ణ, తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, ఎండీ ఉస్మాన్, నిఖిల్ రెడ్డి, తిరుమల మిలీనియం అపార్ట్‌మెంట్స్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 25**



జవహర్ నగర్ : భారతదేశ సార్వభౌమత్వానికి, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అయిన మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జవహర్ నగర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు,

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సేవాదళ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ జనరల్ సెక్రెటరీ కంతి రేణుక ఆధ్వర్యంలో మరియుతెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ జవహర్ నగర్ అధ్యక్షులు యాకచారి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షఫీ ఉద్దీన్ సేవాదళ్ నాయకురాలు పడాల సంగీత, వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి, విజయరాయి. లలిత. రేణుక. సుకన్య. రాణి. లీలావతి. జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షులు శాంతి కోటేష్ గౌడ్ రెడ్డి శెట్టిశ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాదళ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షఫీవుద్దీన్, జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ మరియు సేవాదళ్ చేసిన త్యాగాలను కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించేందుకు సేవాదళ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు మరియు సేవాదళ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో 17 ఏళ్ల బాలిక అదృశ్యం

**- గుర్తుతెలియని వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేసిన తల్లి**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:**



రామంతాపూర్‌లోని లక్ష్మీనారాయణ కాలనీకి చెందిన 17 ఏళ్ల పూజ అదృశ్యమైంది. ఈ ఘటనపై బాలిక తల్లి మల్లెల మల్లేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం.. గత కొన్ని రోజులుగా పూజ ఓ గుర్తుతెలియని వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు తల్లి గుర్తించారు. ఈ విషయమై పలుమార్లు కుమార్తెను హెచ్చరించినట్లు తెలిపారు. అయినప్పటికీ, అక్టోబర్ 24న రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో పనులు చేసుకుంటుండగా పూజ ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. అనంతరం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకడంతోపాటు బంధువులు, స్నేహితులను సంప్రదించినా ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమార్తె అదృశ్యం వెనుక ఫోన్‌లో మాట్లాడిన వ్యక్తి ప్రమేయం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించారు. బాలిక కోసం వెతకడంలో జాప్యం కావడంతో ఫిర్యాదు ఆలస్యంగా చేసినట్లు తెలిపారు.

# రామంతాపూర్‌లో పాత సామాన్ల దుకాణంలో అగ్నిప్రమాదం

**- మంటల్లో గాయపడిన వ్యాపారి.. ఆస్పత్రికి తరలింపు**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 25:**

రామంతాపూర్‌లోని చర్చి కాలనీలో ఆదివారం పాత సామాన్ల దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో దుకాణం నిర్వహిస్తున్న వ్యాపారికి గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. అంబర్‌పేటలోని ప్రేమ్‌నగర్‌కు చెందిన తాతారి పరశురామ్ కొన్నేళ్లుగా చర్చి కాలనీలో పాత సామాన్ల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే అక్టోబర్ 25న ఉదయం 9.30 గంటలకు దుకాణానికి వెళ్లారు. ఉదయం 10.45 గంటల సమయంలో దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఆయన కుమారుడు సాయి సుజన్ ఘటనా స్థలానికి చేరుకోగా, దుకాణం మంటల్లో కాలిపోతున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన పరశురామ్‌ను 108 అంబులెన్స్ ద్వారా డీఆర్‌డీఓ అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఘటనపై బాధితుడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏఐసీసీ/టీపీసీసీ పిలుపు మేరకు డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో "ఓట్ బచావో - దేశ్ బచావో చౌపాల్

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 25**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ లు ఏఐసీసీ పరిశీలకులు డా. శరత్ పిసిసి పరిశీలకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ కరీంనగర్ కార్పొరేషన్, అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్, మున్నూరు కాపు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు మరియు మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, మార్కెట్ చైర్మన్ నర్సయ్య, కరీంనగర్ మహిళా అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్లు, టౌన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు బోయిని బాబు ఎంపిక

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే, అక్టోబర్ 25**




బహుజన సాహిత్య అకాడమీ ఢిల్లీలో ప్రదానం చేసే డా. అంబేద్కర్ జాతీయ అవార్డుకు బోయిని బాబును ఎంపిక చేసామని ఆ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం రోజు హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో ఆయన ఎంపిక పత్రాన్ని బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ చిరుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని బాబు గత రెండు దశాబ్దాలుగా అటు బహుజన సమాజ్ పార్టీలో ఇటు దళిత సంఘాలలో పనిచేస్తూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నాడని అన్నారు. దళిత, బహుజన ప్రజల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు కార్యక్రమాలు చేపట్టాడని కొనియాడారు. వారి సేవానిరతిని గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేశామన్నారు. నవంబర్ 15న ఢిల్లీలో జరిగే 20వ జాతీయ సదస్సు సందర్భంగా బాబుకు ఈ అవార్డును ప్రదానం చేస్తామని తెలిపారు. కాగా తనకు అవార్డు రావడం పట్ల బాబు హర్షం వ్యక్తం చేస్తూ, అవార్డు ఎంపికకి సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# యూపీలో దారుణం.. మరిది ప్రైవేట్ పార్ట్స్‌ను కొరికేసిన వదిన



ఉత్తరప్రదేశ్, అక్టోబర్ 25

ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణ ఘటనొకటి చోటుచేసుకుంది. చిన్న వివాదం కారణంగా ఓ మహిళ తన మరిది ప్రైవేట్ పార్ట్స్ (జననాంగాలు)ను కొరికేసింది. దీంతో మరిదికి తీవ్రంగా గాయమైంది. వెంటనే సమీప ఆసుపత్రికి అతణ్ని తరలించగా వైద్యులు 56 కుట్లు వేశారు. గత శుక్రవారం యూపీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాన్పూర్ నగర్ జిల్లాలోని సజేతి గ్రామంలో ఆ మహిళ కుటుంబం నివసిస్తోంది. మొన్న (శుక్రవారం) తన పిల్లలను ఆమె కొట్టడం మొదలు పెట్టింది. అలా పిల్లలను కొట్టవద్దని మరిది వారించాడు. వదినను అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో వీరి మధ్య మాటామాటా పెరిగింది. అంతే ఒక్కసారిగా ఆవేశానికి గురైన ఆ మహిళ మరిదిపై దాడికి దిగింది. అతడి ప్రైవేట్ పార్ట్స్‌ను కొరికేసింది. ఈ దాడిలో మరిదికి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా... ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సదరు మహిళపై కేసు నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్టు తెలుస్తోంది. నిందితురాలి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ముంబైలో తీవ్ర వాయు కాలుష్యం



ముంబై, అక్టోబర్ 25 :

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వాయు కాలుష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రోడ్లపై పేరుకుపోతున్న దుమ్ము, వాహనాల నుంచి వెలువడే పొగ, నిర్మాణ పనులు, పారిశ్రామిక కార్యకలాపాలు నగరంలో గాలి నాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించని కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే పేరుకుపోతున్నాయి. అక్టోబర్ 24న ముంబైలో గాలి నాణ్యత సూచీ 322కు చేరింది. ఇది అత్యంత అధ్వాన్నమైన గాలి నాణ్యతను సూచించే స్థాయి. అదే రోజు ఢిల్లీలో ఏక్యూఐ 176గా నమోదైంది. సాధారణంగా మన దేశంలో ఢిల్లీని అత్యంత కాలుష్య నగరంగా భావిస్తారు. అలాంటిది ఢిల్లీకి దాదాపు రెట్టింపు స్థాయిలో ముంబైలో గాలి కాలుష్యం పెరిగిపోయింది. ముంబైలో వాయు కాలుష్యానికి నిర్మాణ పనులు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము, వాహనాల రాకపోకలు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య కారకాలు ప్రధాన కారణాలు. వాహనాలు ప్రయాణించే సమయంలో రోడ్లపై ఉన్న సూక్ష్మ ధూళి కణాలు గాలిలోకి చేరుతున్నాయి. రద్దీగా ఉండే కూడళ్లు, ప్రధాన రహదారుల వద్ద వాహనాల పొగ కూడా సమస్యను మరింత పెంచుతోంది. నగరంలో భారీ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల పనులు కొనసాగుతుండటంతో నిర్మాణ ప్రదేశాల నుంచి వెలువడే ధూళిని నియంత్రించడం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) నిర్మాణ ప్రదేశాల్లో కాలుష్య నియంత్రణ కోసం 28 అంశాలతో కూడిన మార్గదర్శకాలను జారీ చేసింది. నగరంలోని వివిధ వార్డుల్లో 76 ప్రత్యేక బృందాలను కూడా నియమించింది. ప్రతి బృందం రోజుకు కనీసం రెండు నిర్మాణ ప్రదేశాలను తనిఖీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముంబై నగరంలో సముద్ర తీరంలో ఉండటంతో సాధారణంగా గాలుల ద్వారా కాలుష్య కారకాలు చెదిరిపోయే అవకాశం ఉంటుంది. అయితే గాలి వేగం తగ్గినప్పుడు, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు కాలుష్య కారకాలు ఒకేచోట పేరుకుపోతాయి. గాలిలోని తేమ, సముద్రపు ఉప్పు కణాలు కూడా పొగమంచు వంటి పొర ఏర్పడటానికి కొంతవరకు దోహదపడవచ్చు.

# ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటాం

## ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్



న్యూఢిల్లీ, అక్టోబర్ 25 :

ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నిర్వహించిన దాడులు తమ సత్తాను చాటాయని భారత వైమానిక దళాధిపతి (ఐఏఎఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. శత్రువులు ఐఏఎఫ్ నుంచి తప్పించుకో లేరని ఆ ఆపరేషన్ నిరూపించిందని పాకిస్థాన్‌ను హెచ్చరిస్తూ ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సుమారు 1,200 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలపై దాడులు నిర్వహించామని వెల్లడించారు. ఆ విజయాన్ని చూసి ప్రస్తుత సామర్థ్యాలతోనే ఆగిపోరాదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత పటిష్టంగా వైమానిక దళ సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యర్థి వ్యూహాలు మారుతున్న కొద్దీ వేగంగా స్పందించేందుకు, వివిధ ప్రత్యామ్నాయాలను అందుబాటులో ఉంచుకోవడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఒకే ఆయుధం లేదా వ్యవస్థపై ఆధారప డకుండా అనేక రకాల సామర్థ్యాలను వినియోగించగలిగే దళం పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలదని చెప్పారు. ఇదే విధానం ద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా నియంత్రించగలిగామని తెలిపారు. నిరుడు మేలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలతో పాటు పాక్ ఆక్రమిత ప్రాంతాల్లోని లక్ష్యాలపై కచ్చితమైన దాడులు నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్‌తో తాము ఎంచుకున్న వ్యూహం సరైనదేనని నిరూపించామని ఏపీ సింగ్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే దిశగా ముందుకు సాగుతామని, దేశం మరోసారి బాధ్యత అప్పగిస్తే మరింత వేగంగా, కచ్చితత్వంతో వైమానిక దళాన్ని సిద్ధం చేస్తామని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన కొన్ని ఆయుధ వ్యవస్థలు ఆ ఆపరేషన్‌లో అసాధారణ పనితీరు కనబరిచాయని ఆయన వెల్లడించారు. శత్రు భూభాగంలో లోతుగా ఉన్న లక్ష్యాలపై తీవ్ర ప్రభావం చూపేలా దాడులు నిర్వహించామని చెప్పారు. ఆపరేషన్ మొత్తం సమయంలో పౌర ఆస్తులకు, ప్రాణాలకు నష్టం కలగకుండా చూశామన్నారు. ఆ ఆపరేషన్ విజయానికి ఏ ఒక్క ఆయుధం లేదా యుద్ధ విమానం మాత్రమే కారణం కాదని వైమానిక దళాధిపతి వివరించారు. కచ్చితమైన నిఘా సమాచారం, నెట్‌వర్క్ ఆధారిత ఆపరేషన్లు, శత్రు పరిధికి వెలుపలి నుంచే ప్రయోగించగల ఆయుధాలు, కచ్చితత్వంతో కూడిన అటాకింగ్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వంటి వాటితో ఆశించిన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

# వసుధైక కుటుంబం మాటల్లో కాదు..

## చేతల్లో చూపిస్తున్నాం: జైశంకర్



ఢిల్లీ, అక్టోబర్ 25:

ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని భారత్ మంటపంలో నిర్వహించిన చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రసంగించారు. ప్రపంచ దేశాలకు టీకాల పంపిణీ, అభివృద్ధి భాగస్వామ్యాలు, మానవతా సాయం ద్వారా భారత్ తన 'వసుధైక కుటుంబం' (ప్రపంచమంతా ఒకే కుటుంబం) సిద్ధాంతాన్ని కేవలం ప్రచారం చేయడమే కాకుండా ఆచరణలో చూపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**కోవిడ్ సమయంలో సాయం:**

దేశంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతున్న సమయంలోనే, ఇతర వెనుకబడిన దేశాలకు కూడా టీకాలను అందించి భారత్ పెద్దమనసు చాటుకుందని గుర్తుచేశారు.

**అభివృద్ధి భాగస్వామ్యం:**

భారత్ నేడు 78 దేశాలలో వందలాది అభివృద్ధి ప్రాజెక్టులను నిర్వహిస్తోందని, శిక్షణ, సామర్థ్య నిర్మాణ సంస్థలలో ప్రపంచానికి చోటు కల్పిస్తోందని తెలిపారు.

**తక్షణ స్పందన:**

నేపాల్, శ్రీలంక, వెనిజులా లేదా జమైకా వంటి దేశాల్లో విపత్తులు ఎదురైనప్పుడు భారత్ మొదటిగా స్పందించి ఆదుకుందని తెలిపారు. ప్రపంచ యుద్ధ వాతావరణం - దౌత్యమే మార్గం: ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో జరుగుతున్న రెండు ప్రధాన యుద్ధాల ప్రభావం నేరుగా సంబంధం లేని ప్రపంచ దేశాలు, ఆర్థిక వ్యవస్థలపై తీవ్రంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 'మనం మూగప్రేక్షకులుగా మిగిలిపోలేము.. చర్చలు, దౌత్య మార్గాలే ఏకైక పరిష్కారమని భారత్ స్పష్టం చేస్తోంది' అని ఆయన అన్నారు.

**ఐక్యరాజ్యసమితిలో సంస్కరణల ఆవశ్యకత:**

ఐక్యరాజ్యసమితి బలహీనతలను, పరిమితులను గుర్తించి మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని జైశంకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ నిర్ణయాధికారాల్లో పెద్ద భాగమైన దేశాలను పక్కనబెట్టలేరని, ఐక్యరాజ్యసమితి సంక్షోభాల వేళ నాయకత్వాన్ని వహించాలి తప్ప ప్రేక్షక పాత్ర వహించకూడదని వ్యాఖ్యానించారు.

# ఉపాధి హామీలో ఏఐ వెరిఫికేషన్

## కూలీల హాజరు నమోదుకు కొత్త ఫీచర్లు



న్యూఢిల్లీ, అక్టోబరు 25 :

గ్రామీణ ఉపాధి హామీ పథకం(వీబీ జీ రామ్‌జీ) పనుల్లో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఏఐ ఆధారిత వెరిఫికేషన్‌గా అప్‌గ్రేడ్ చేయను న్నారు. కూలీల హాజరు నమోదులో అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే దీనిని ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. వాస్తవానికి ఈ ఏడాది మార్చిలోనే ఉపాధి హామీ పనుల్లో ముఖ నిర్ధారణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రవేశపెట్టినప్పటికీ.. కూలీల నకిలీ హాజరు అలాగే కొనసాగుతున్నట్లు గుర్తించారు. కూలీల ప్రత్యక్ష ముఖానికి బదులుగా వారి ఫొటోను ఫొటో తీయడం లాంటివి చోటుచేసుకుంటున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత వెరిఫికేషన్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడించారు. బతికి ఉన్న మనిషి కెమెరా ముందుకు వస్తేనే హాజరు నమోదయ్యేలా దీనిని రూపొందించినట్లు తెలిపారు. ఎక్కడైనా నకిలీ హాజరు నమోదు వంటి తప్పులు జరిగినట్లు గుర్తిస్తే.. వాటిని సరి చేసేదాకా ఆ పనికి సంబంధించిన నిధుల బదిలీ ఆటోమేటిక్‌గా నిలిచిపోతుందన్నారు. అయితే మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని పని ప్రదేశాల్లో మాత్రం ఆఫ్‌లైన్‌లోనే హాజరు నమోదు కొనసాగుతుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులు వంటి వారి విషయంలో, సాంకేతిక సమస్య ఎదురైన సందర్భంలో ఏఐ ఆధారిత నమోదు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా, డిజిటల్ వ్యవసాయ రంగంలో భారత్ కీలక మైలురాయిని చేరుకుందని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. నిర్దేశిత గడువు కంటే ముందే దేశవ్యాప్తంగా 11 కోట్ల మంది రైతులకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కార్డులు(ఫార్మర్ ఐడీ) ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2027 మార్చి 31 నాటికి 11 కోట్ల ఫార్మర్ ఐడీ కార్డుల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా.. గడువు కంటే ఐదు నెలల ముందే విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

# యూట్యూబర్ అమృత్ సింగ్‌పై కేరళంలో కేసు..




న్యూఢిల్లీ, అక్టోబర్ 25 :

ఉత్తరప్రదేశ్‌కు చెందిన యూట్యూబర్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అమృత్ సింగ్ డారెన్ పై కేరళం పోలీసులు కేసు నమోదు చేశారు. కొచ్చిలోని ఫోర్ట్ కొచ్చి ప్రాంతంలో ఉన్న ఓ కేఫ్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయనే ఆరోపణలతో ఈ చర్య తీసుకున్నారు. ఈ వ్యవహారంపై కేరళం రాజకీయాల్లోనూ చర్చ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ విమర్శలు గుప్పించారు. ఫోర్ట్ కొచ్చిలోని కాశీ ఆర్ట్ కేఫ్ గురించి డారెన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఆ కేఫ్‌లో మహాత్మా గాంధీ చిత్రంతోపాటు పాకిస్థాన్ వ్యవస్థాపకుడు మహమ్మద్ అలీ జిన్నా చిత్రాన్ని ప్రదర్శించడాన్ని ఆయన ప్రశ్నించారు. అక్కడ గొడ్డు మాంసం వడ్డిస్తున్నారని కూడా వెల్లడించారు. అంతేకాకుండా, ఆ ప్రాంతంలో ముస్లింల ఆధిపత్యం తీవ్రంగా ఉందని, కొన్ని వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పలేకపోతున్నారని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆయన వీడియోలోని వ్యాఖ్యలు మతాల మధ్య అనుమానాలు, విద్వేషాలు పెంచే ప్రమాదం ఉందనే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ఈ వీడియోపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేరళంలో మత విద్వేషానికి చోటు లేదని, రాష్ట్రాన్ని ప్రతికూలంగా చిత్రీకరించి సమాజంలోని వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను అంగీకరించబోమని పేర్కొన్నారు. సదరు యూట్యూబర్‌పై కేసు నమోదైందని, చట్ట ప్రకారం చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ అంశంపై కేరళం బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. ముఖ్యమంత్రి మత సామరస్యం గురించి మాట్లాడటాన్ని స్వాగతిస్తామ న్నారు. అయితే అన్ని మతాల ప్రజల మనోభావాల విషయంలో ఒకే విధమైన సున్నితత్వం ఉండాలని అన్నారు. హిందువులు, దేశ అనుకూల భావాలు కలిగినవారి ఆందోళనలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. మత సామరస్యం విషయంలో ఎంపిక చేసుకుని స్పందించడం సరికాదని విమర్శించారు. జిన్నాకు సంబంధించిన కళాకృతి, మతపరమైన మనోభావాలు, హమాస్‌కు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు వంటి అంశాలపై కూడా ప్రభుత్వం సమానంగా స్పందించాలని రాజీవ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103